జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 49 | హైదరాబాద్, డిసెంబరు 09 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# జనరల్ బిపిన్ రావత్ కన్నుమూత

## కుప్ప కూలిన సైనిక హెలికాప్టర్... 13 మంది దుర్మరణం

## ప్రమాదంలో చిత్తూరు జిల్లా వాసి మృతి

చెన్నై: తమిళనాడు కూనూరు సమీపంలో సైనిక హెలికాప్టర్ కూలిపోయిన ఘటనలో 13 మంది కన్నుమూశారు. హెలికాప్టర్‌లో మొత్తం 14 మంది ప్రయాణిస్తుండగా 13 మంది చనిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. మృతుల్లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ సతీమణి మధులిక ఉన్నారు. గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలుండటంతో డీఎన్ఏ టెస్టులు చేస్తున్నారు. సూలూరు నుంచి వెల్లింగ్టన్‌లోని డిఫెన్స్ సర్వీసెస్ కాలేజీకి వెళుతుండగా మధ్యాహ్నం 12:20 నిమిషాలకు ఈ హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణాలేమిటో తెలుసుకునేందుకు భారత వాయు సేన (ఐఏఎఫ్) దర్యాప్తునకు ఆదేశించింది.



**ప్రమాదంలో చిత్తూరు జిల్లా వాసి మృతి**

తమిళనాడులో కూలిన రక్షణశాఖ హెలికాప్టర్ ప్రమాదం మృతుల్లో చిత్తూరు జిల్లా కురబలకోట వాసి కూడా ఉన్నారు. ఎగువ రేగడ గ్రామానికి చెందిన సాయితేజ రక్షణ శాఖలో లాన్స్ నాయక్‌గా విధులు నిర్వహిస్తున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్‌కు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా సాయితేజ విధులు నిర్వహిస్తుండగా దుర్ఘటన జరిగింది. సాయితేజ 1994లో జన్మించారు. 2013లో ఆర్మీలో చేరారు.

సాయితేజకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లల చదువుల కోసం నివాసాన్ని మదనపల్లికి మార్చారు. చివరిసారిగా వినాయక చవితికి సాయితేజ స్వగ్రామానికి వెళ్లారు. ఉదయం తన భార్యతో సాయితేజ ఫోన్లో మాట్లాడినట్లు సాయితేజ బాబాయ్ సుదర్శన్ తెలిపారు. ఈ హెలికాప్టర్ ప్రమాదంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ కన్నుమూశారని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ప్రకటించింది. ఘటనలో రావత్‌తో పాటు ఆయన భార్య సహా 13 మంది చనిపోయారంటూ ఐఏఎఫ్ ట్వీట్ చేసింది.

## సింగరేణిలో కోల్ బ్లాక్స్..

# వేలాన్ని నిలిపి వేయాలి: కేసీఆర్



హైదరాబాద్: కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణిలో తలపెట్టిన 4 కోల్ బ్లాక్స్ వేలాన్ని నిలిపి వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి విన్నవించారు. 4 కోల్ బ్లాక్స్ వేలాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలు గురువారం నుంచి మూడు రోజుల పాటు సమ్మెకు పిలుపునిచ్చిన నేపధ్యంలో ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానికి లేఖ రాశారు. సాలీనా 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడులోని థర్మల్ పవర్ స్టేషన్ల బొగ్గు అవసరాలను తీర్చడంలో సింగరేణి కీలక భూమిక పోషిస్తున్నదని సీఎం లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో గరిష్ట విద్యుత్ డిమాండ్ జూన్ 2014లో 5,661 మెగావాట్లు ఉండగా 2021 మార్చి నాటికి 13,688 మెగావాట్లకు పెరిగినందున విద్యుత్ ఉత్పత్తికి నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేయడం చాలా కీలకమని తెలిపారు. సింగరేణిలో బొగ్గు అవసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక మైనింగ్ లీజులను మంజూరు చేసిందని, దానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కూడా ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు.

# బిపిన్ రావత్‌కు పలువురి సంతాపం



న్యూఢిల్లీ: తమిళనాడు ఆర్మీ హెలికాప్టన్ కుప్పకూలిన ఘటన ప్రతి ఒక్కరిని తీవ్రంగా కలిచి వేస్తోంది. హెలీకాప్టర్‌లో మొత్తం 14 మంది ప్రయాణిస్తుండగా.. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్, ఆయన భార్య మధులితోపాటు 11 మంది సైనిక సిబ్బంది మృతి చెందినట్లు వాయుసేన అధికారికంగా వెల్లడించింది. బిపిన్ మృతి పట్ల

(మిగతా 2లో..)

# వరలక్ష్మి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం :హరీశ్‌రావు



నారాయణపేట : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఎన్ఎం వరలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించాలని జిల్లా వైద్య శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. వరలక్ష్మి మృతి బాధాకరమన్నారు. రూ. 50 లక్షల బీమా సొమ్ము, వారి కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పిస్తామని మంత్రి హామీనిచ్చారు. వరలక్ష్మి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ..వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అమిత్‌షాతో తెలంగాణ బీజేపీ నేతల సమావేశం..

## తెలంగాణ రాజకీయాలపై చర్చ..



న్యూఢిల్లీ: తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్‌కు కేంద్ర బీజేపీ ఆఫీసు నుంచి పిలుపు వచ్చింది. తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో గురువారం భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రెండు రోజుల కిందట అమిత్ షా అపాయింట్మెంట్ కోరారు. గురువారం అందుబాటులో ఉండాలని బండి సంజయ్‌కు అమిత్ షా ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చినట్టుగా సమాచారం. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో సహా నలుగురు ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్యేలు అమిత్ షాతో భేటీ కానున్నారు. రెండో విడత ప్రజాసంగ్రామ యాత్ర, రాష్ట్ర రాజకీయాలు, ముఖ్యంగా వరి విషయంలో స్టేట్ గవర్నమెంట్ వైఖరిపై అమిత్ షాతో చర్చించే అవకాశం ఉంది. ఇదిలావుంటే.. కలిసొచ్చే వారు ఎవరు? కాషాయం కండువా కప్పుకునే వారు ఎవరు? ఇదే ఇప్పుడు బీజేపీ నేతల ముందున్న టార్గెట్. ఎక్కువ మందిని చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలన్నది కమలనాథుల ప్లాన్. అందుకే తెలంగాణ కాషాయ దళం జాయినింగ్స్‌పై ఫోకస్ పెట్టింది. ఇతర పార్టీల నుండి వచ్చే వారి కోసం గేట్లు తెరిచి ఉన్నట్లు ప్రకటించిన బీజేపీ.. వర్షస జాయినింగ్‌లకు ఏర్పాటు చేస్తోంది. మరోవైపు ఎన్నికల వరకు జాయినింగ్స్ ఉంటూనే ఉంటాయి, అందుకే చేరికలు సరికొత్త రూపంలో ఉండాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారట. పక్కా ప్లాన్‌తో ముందుకు పోవాలని అనుకుంటుందంట కమలదళం.

## ప్రభుత్వ ప్రతిపాదనకు రైతు సంఘాలు ఓకే..



న్యూఢిల్లీ: పెండింగ్‌లో ఉన్న రైతు సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రైతు సంఘాలు అంగీకారం తెలిపాయి. గురువారం మద్యాహ్నం 12 గంటలకు ప్రభుత్వం, రైతు సంఘాల మధ్య ఈ విషయమై చర్చలు జరగనున్నాయి. ఐదుగురు సభ్యులు ఉన్న సంయుక్త కిసాన్ మోర్చాకు మంగళవారం కేంద్ర ప్రభుత్వం అన్ని వివరాలతో కూడిన ఒక ముసాయిదాను పంపింది. కనీస మద్దతు ధర, ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లు 2020/2021 ని ఉపసంహరించుకోవడం, రైతులపై పెట్టిన క్రిమినల్ కేసులను ఎత్తివేయడం, చనిపోయిన రైతులకు పరిహారం ఇవ్వడం సహా ఇతర రైతు సమస్యలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరగనున్నాయి. మంగళవారం సాయంత్రం ఈ విషయమై సింఘు సరిహద్దులో రైతు సంఘాల అధినేతు సమావేశమై చర్చించారు. అయితే ఇందులో ప్రధానంగా చెప్పుకోవాల్సింది ఏంటంటే.. రైతు ఆందోళనను విరమేందుకు సంయుక్త కిసాన్ మోర్చా సముకత తెలిపినట్లు సమాచారం. అయితే బుధవారం ప్రభుత్వంతో చర్చల అనంతరం దీనిపై క్లారిటీ ఇస్తారని తెలుస్తోంది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన గవర్నర్



నల్లగొండ: తెలంగాణలో ధాన్యం కొనుగోళు ఎలా ఉన్నాయన్న విషయాన్ని తెలుసుకునేందుకు రాష్ట గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ బుధవారం నల్గొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె రెండు ముఖ్యమైన కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ పలువురు రైతులతో ముచ్చటించారు. దుప్పల పల్లి, అర్జాల బావి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్న కేంద్రాలకు వెళ్లిన గవర్నర్ అక్కడ కొనుగోలు విధానం, కొనుగోళ్లతీరు, అక్కడ రైతులకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం తరపున సౌకర్యాలు ఎలా ఉన్నాయంటూ వారిని అడిగారు. అలాగే పంట ఎంత వచ్చింది, ధాన్యాన్ని నింపడానికి అవసరమైన బ్యాగుల లభ్యత గురించి అడిగారు. ఈ సందర్భంగా అధికారులు కొనుగోలుకేంద్రాల తీరుపై గవర్నర్కు వివరించారు. సేకరణ విధానం, సౌకర్యాల కల్పన వంటి వాటిని వివరించారు. అంతకు ముందు గవర్నర్ నల్గొండ జిల్లా షేర్ బంగ్లా ప్రాంతంలో భక్తాంజనేయ సహిత సంతోషిమాతా దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

INVESTORS AMONGST MEMBERS SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# బిపిన్ రావత్‌కు పలువురి సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ సీఎం కేసీఆర్‌తో పాటు పలువురు సంతాపం ప్రకటించారు.

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం**

తమిళనాడు హెలికాప్టర్? ప్రమాదంలో కన్నుమూసిన బిపిన్ రావత్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. "జనరల్ బిపిన్ రావత్ అద్భుత సైనికుడు. నిజమైన దేశభక్తుడు. ఆయన మన సాయుధ బలగాలను, భద్రతా యంత్రాంగ ఆధునీకీకరణలో దోహదపడ్డారు. వ్యూహాత్మక విషయాలపై ఆయన ఆలోచనలు అసాధారణం. ఆయన మృతి నన్ను తీవ్రంగా కలచివేసింది. ఓం శాంతి' . అని ట్వీట్ చేశారు.

**రాష్ట్రపతి రామ్ నాథ్ కొవింద్ సంతాపం**

జనరల్ బిపిన్ రావత్, అతని భార్య మధులిక అకాల మరణం పట్ల రాష్ట్రపతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం తన ధీర కుమారుల్లో ఒకరిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభూమికి అతని నాలుగు దశాబ్దాల నిస్వార్థ సేవ అసాధారణమైన శౌర్యం, వీరత్వం గుర్తించబడిందన్నారు. హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణనష్టం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మరణించిన ప్రతి ఒక్కరికి నివాళులు అర్పించడంలో తాను తోటి పౌరులతో కలుస్తానని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## మధిరలో ప్రజలకు హానీ చేస్తున్న కొండముచ్చులను పట్టుకొని ప్రజలను రక్షించండి: బెజవాడ రవి సిపిఐ పట్టణ కార్యదర్శి



మధిర డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలోగత కొన్ని నెలలుగా మధిరలోని పలుప్రాంతాలలో ముఖ్యంగా మధిర రైల్వేస్టేషన్ పరిధిలో కొండముచ్చులు ప్రజల మీద దాడి చేస్తున్నాయని పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా మోతుకుంటున్నా అటు రైల్వే అధికారులుగాని, అటవీ అధికారులు కానీ, మున్సిపాలిటీ పాలకవర్గం కానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడం అత్యంత దారుణమని బెజవాడ రవి విమర్శించారు. కొన్నినెలలుగా కొండముచ్చుల బారిన పడి పదుల సంఖ్యలో ప్రజలు గాయపడుతుంటే మధిర మున్సిపాలిటీ పాలకవర్గం గోవాలో చిందులేస్తూ మజా చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టుకుని ఆనందిస్తున్నారని విమర్శించారు.ప్రజలను గాయపరుస్తున్న కొండముచ్చులను తక్షణమే మున్సిపాలిటీ అధికారులు, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో వాటిని పట్టుకొని దూరంగా ఉన్న అడవులలో వదలాలని కోరినారు. మరొకరికి కొండముచ్చులవలన ప్రమాదం సంభవిస్తే ఫారెస్ట్ ఆఫీస్ ముట్టడికి సిపిఐ పట్టణ కమిటీ పిలుపునివ్వాల్సి వస్తుందని బెజవాడ రవి హెచ్చరించారు.

## ఏన్ ఎస్ ఆర్ కోల్డ్ స్టోరేజీ ఎదుట రైతుల ఆందోళన



మధిర డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో గ్రామం దెందుకూరు న్ ఎస్ ఆర్ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం రైతుల విలువైన మిరపకాయ బస్తాలను అమ్ముకొని సంబంధిత రైతుల రాగానే మీ బస్తాలు లేవని నాణ్యతలేని బస్తాలను మీకు ఇస్తామని మీ బస్తాలు దొరకడం లేదని తాలు కాయ చెత్తాచెదారం బస్తాలను తీసుకోవాలని రైతులకు చెప్పడంతో రైతులు తీవ్ర ఆందోళన చెంది సిపిఎం పార్టీ నాయకులు సంప్రదించారు. ఇట్టి విషయమై యాజమాన్యాన్ని ప్రశ్నించడం కోసం స్టోరేజ్ వద్దకు సిపిఎం పార్టీ మండల బృందం వెళ్లగా యాజమాన్యం అందుబాటులో లేదని నెలల తరబడి తమ కాయలు అమ్మడం కోసం ఎదురుచూస్తున్న తమ కాయలు తమకు చూపించడం లేదని నాగవల్లి జయలక్ష్మి, కారుకొండ బోసు ,సురభి వాసు, నల్లగట్ల శ్రీను, జర్పుల వెంకటేశ్వర్లు రైతులు సిపిఎం నాయకులు ముందు వాపోయారు వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని స్టోరేజ్ ఎదుట ఆందోళన చేపట్టారు. స్టోరేజి యాజమాన్యం అధిక రేట్లకు రైతుల పంటలు రైతులకు తెలియకుండా అమ్ముకొని తీరా రైతుల వచ్చేసరికి వారి పంటను వారికి అప్పజెప్పలేక ముఖం చాటేస్తున్నారు అని అర్థమవుతుందని అన్నారుగతంలో కూడా యాజమాన్యం రైతులను మోసం చేసి. స్టోరేజ్ లో పెట్టుకున్న రైతుల మిర్చి బస్తాలను మార్చి తడిసిపోయిన ఆగమైపోయిన బస్తాలను అంట కట్టాలని చూశారని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శ్రీలం నరసింహారావు మండల కార్యదర్శి మంద సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దాల ప్రభాకర్ ఓట్ల శంకర్రావు పడకంటి మురళి నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి డిసెంబర్ 8 వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికీ చెందిన జువ్వగాని కిష్టయ్య సుగుణమ్మ దంపతుల కుమార్తె గౌతమి వివాహం శివసాయి ఫంక్షన్ హాల్ లో వివాహానికి ఇందుర్ విద్యాసంస్థల చైర్మెన్ రేపాక ప్రదీప్ రెడ్డి హాజరై నుతన వదువరులను ఆశీర్వదించారు.అనంతరం ఆడపిల్ల పెళ్లి కానుక పథకం ద్వార 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రేపాక సందీప్ రెడ్డి,మాద శంకర్ గౌడ్,పంతంగి కిష్టయ్య,నర్సింహ,శ్రీనివాస్ రెడ్డి, రఘునాదం, శ్రీనివాస్, మహేష్,శ్రీకాంత్,మధు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు

**సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు**



బోనకల్, డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని వరి సాగు చేయు రైతులు వరికి బదులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవలసిందిగా వ్యవసాయ సంచాలకులు (మధిర) కొంగర వెంకటేశ్వరరావు చిన్నబీరవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో తెలియజేయడం జరిగింది.భారతీయ ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ )యాసంగి లో పండించే వడ్లను కొనుగోలు చేయట్లేదని, ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాలు ఉండవు కాబట్టి రైతులందరు ఆరుతడి పంటలు వైపు మొగ్గు చూపాలని, అన్నారు.మినుము :-సాధారణంగా వానకాలం వరి కోత అనంతరం మినుము పంట సాగు తగు సత్ఫలితాలను ఇస్తుంది తేమను పట్టి ఉంచే అన్ని రకాల నేలలో అనుకూలం బరువు నేలలు అత్యంత శ్రేయస్కరంగా ఉంటాయి. నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు వరి మాగాణులలో మినుమును సాగుచేయవచ్చును. ఎకరాకు 6 -7 కేజీల విత్తనం అవసరం అవుతాయని,అనువైన రకాలు %ఖ%-31,ఎల్బిజీ-752,ఎల్బిజి 787 రకాలు మంచి దిగుబడిని ఇస్తాయి. సమగ్ర యాజమాన్య పద్ధతులు ద్వారా ఎకరాకు 4-8 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చును అన్నారు.పెసర :-తేమను పట్టి ఉంచే అన్ని రకాల నేలల్లో అనుకూలం అని, నవంబర్15 నుండి డిసెంబర్ 15 వరకు సాగు చేయవచ్చునని, అనువైన రకాలు ఎంజీజీ295,ఎంజీజీ347 వంటి రకాలు మంచి దిగుబడులును ఇస్తాయి.ఎకరాకు 6-8 కేజీల విత్తనం అవసరం అవుతుంది.శనగ:- బరువైన నల్ల రేగడి భూముల్లో మంచి దిగుబడులును ఇస్తాయని నవంబర్ 15- డిసెంబర్15 వరకు సాగు చేసుకోవచ్చునని అన్నారు.దేశవాళీ రకాలు:-జేజి 11,నంద్యాల శేనగ-47,జెజి:130 వంటి రకాలు మంచి దిగుబడినిస్తాయికాబూలీ రకాలు:-శ్వేత,నంద్యాల శేనగ-810 వంటివి ఎకరాకు6-12 క్వింటాల్ దిగుబడినిస్తాయి.వేరుశెనగ:- యాసంగి లో అధిక విస్తీర్ణం లో సాగు చేసే ఆరుతడి పంటల్లో ఒకటి వేరుశెనగ,ఎర్ర చల్కా నెలల్లో అత్యంత అనుకూలంగా ఉంటాయని, కదిరి6,కదిరి1812,కదిరి9 వంటి రకాలు దిగుబడులిస్తాయి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గోపి,గ్రామ సర్పంచ్ శాంతయ్య, గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు మరియు రైతులు పాల్గొన్నారు.

## స్వర్గీయ డాక్టర్ వసంతమా మానసిక వికలాంగుల సేవా సదనం లో దివ్యాంగులకు కోవిడ్ వాక్సిన్



మధిర డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలోపీపీ యూనిట్ పరిధిలో గల మధిర స్వర్గీయ డా. వసంతమ్మ మానసిక వికలాంగుల సేవాసదనం నందు పిహెచ్సి మాటూరుపేట వైద్య అధికారి డా వెంకటేష్ ఆదేశాల మేరకు పీపీ యూనిట్ ఏ ఎన్ ఎమ్ పి సంధ్య టీమ్ దివ్యా%శీ%గులకు రెండొవ డోస్ కరోనా వాక్సిన్ విద్యార్థులను పరీక్షి%శీ%చి వారికీ కరోనా వాక్సిన్ వేసినారు. అనంతరం చిరు వ్యాదులకు చికిత్స చేసినారు. కరోనా గురించి అవగాహన పరిచినారు. డైరెక్టర్ డా షీలా మేడం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సేవా సదనం ప్రస్తుతం నారి కుమార్ దివ్యాంగుడు కేర్ టేకర్ గా వ్యవహరిస్తున్నారు ఈ కార్యక్రమం ఆరోగ్యపరి వేక్షకులు లతా శ్రీ ఎఎన్ఎం పి సంధ్య ఎఎన్ఎం టీ పద్మావతి ఆశ కార్యకర్తలు లక్ష్మి లీలా,జ్యోతి,నిర్మల, వసంత విజయ పాల్గొన్నారు.

## ఖానాపూర్ గ్రామానికి రానున్న భువనేశ్వరి పీఠాధిపతి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 8ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఖానాపూర్ గ్రామం లో రేపు గురువారం తేది 9-12-2021 రొజున భువనేశ్వరి పిఠదిపతి పరమ పూజ్యనియ శ్రీ శ్రీ శ్రీ కమలనంద బారతి స్వామిజి ఇబ్రహీంపట్నం కు విచ్చేస్తున్నారు..భువనేశ్వరి పిఠదిపతి గా బాధ్యతలు స్వీకరించిన తర్వత మొట్టమొదటి సారిగా మన నియోజకవర్గం కు విచ్చేస్తున్నరు..మన ప్రాంతం లొ స్వామిజి గతము లొ చాతుర్మాస దిక్ష నిర్వహించి సుమరు 100గ్రామలలొ దర్మప్రచార సభలు సమావేశాలు నిర్వహించి హైందవ ధర్మము యొక్క విశిష్ట త ను తెలియచేసారు..గతంలో మన ప్రాంతం నుండి లక్ష్య దేవలయల సందర్షణ కార్యక్రమం ప్రారంభించి తెలంగాణ అంధ్ర రాష్ట్ర లొ వెలది గ్రామాలు లలొ శిదిలమైన దేవలయలను తిరిగి దుఫదిప నైవేద్యాలు ఏర్పాటు చేసేవిందంగా హిందూ సమాజాన్ని చైతన్యము చెయ్యడం జరిగింది.. పరమ పుజ్యనియ గౌరవ స్వామిజి గారు మన ప్రాంతంలో ని భక్త కొటి అహ్వనని మన్నించి రేపు మద్యాహ్నం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ లొని అతి పురాతన మైన జ్ఞణ సిద్ద లింగేశ్వర స్వామి దేవలయన్ని సందర్శించి ప్రత్యేక పుజలు నిర్వహిస్తారు.. ఈ సందర్భంగా స్వామివారు భక్తుల కు అశిస్సులు అందించడం జరుగుతుంది.. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమం లొ భక్త కొటి పాల్గొన్న వలసిందిగా హిందూ దేవలయ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపు నిస్తుంది .మడుపు వేణుగొపాల్ రావు కన్వినర్ హిందూ దేవాలయ పరిరక్షణా సమితి రంగారెడ్డి జిల్లా.

## నిరాడంబరంగా బండ ప్రకాష్ ప్రమాణ స్వీకారం

**ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు**



బెల్లంపల్లి డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: ముదిరాజుల ఆశాజ్యోతి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్ ప్రమాణ స్వీకార కార్యక్రమం విధాన సభ ప్రాంగణం ఆడంబరంగా జరిగిందని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. హైదరాబాదులో బండ ప్రకాష్ ప్రమాణ స్వీకారాణికి హాజరైన ఆయన చరవాణి లో" ప్రజా పాలన" ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం అనంతరం ర్యాలీగా బయలుదేరి గన్ పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం ఎన్నో విధాల సహాయ సహకారాలు అందిస్తూ, గతంలో రాజ్యసభ సభ్యునిగా ప్రస్తుతం ఎమ్మెల్సి గా పదవిని ఇచ్చి మరింత బాధ్యత అప్పగించారని అప్పగించిన బాధ్యతను శిరసా వహిస్తూ ముదిరాజుల అందరికీ అందుబాటులో ఉండి జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తాననీ అన్నారనీ మత్స్యకారుల ప్రయోజన కోసం, బంగారు తెలంగాణ సాధన కోసం, పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ములకలపల్లి వెంకటేశ్వర్లు మంచిర్యాల జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు దండ బోయిన భాస్కర్ ముదిరాజ్, కార్యదర్శి పేట మల్లయ్య ముదిరాజ్, భీమిని మండల అధ్యక్షుడు పిడుగు శ్రీనివాస్ ముదిరాజ్, హాజరయ్యారని, చెప్పగానే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన వివిధ జిల్లాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులకు, కార్యదర్శులకు, ముదిరాజ్ సోదరు లందరికీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసులు ఉన్నది ప్రజల కోసమే.. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: పోలీసులు ఉన్నది ప్రజలకు సేవ చేయడానికే అని పోలీసు వారిని మరోవిధంగా భావించకూడదని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.బుధవారం నాడు నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలం మెట్టు పల్లి గ్రామంలో కన్నెపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పోలీసు మీ కోసం "అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వృద్ధులకు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏ సి పి ఎడ్ల మహేష్ , తాండూరు సి ఐ బాబూరావు, కన్నెపల్లి ఎస్ ఐ, ప్రశాంత్ రెడ్డి , స్థానిక సర్పంచ్ లక్ష్మీ-భీమయ్య , ఇతర ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతికి సోపానం రోడ్ల నిర్మాణం

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లిమంజుల రమేష్**



వికారాబాద్ బ్యూరో 08 డిసెంబర్ ప్రజాపాలన : ప్రగతికి సోపానం రోడ్ల నిర్మాణమేనని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో రూ. 4. 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను పూజా కైంకర్యాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ లిముఖ్యమంత్రి కెసిఆర్లి పాలనలో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి లికేటీఆర్లి ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్లి సహకారంతో పార్టీలకు అతీతంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, టిఆర్ఎస్ నేత సుభాన్ రెడ్డి, %ూజు, ఐజు%, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వంకాయలపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదానం



మధిర డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో లడక బజారు శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో దాతల సహకారంతో దాతవంకాయలపాటినాగేశ్వరావు ఉదయాస్తమాన పూజ పడిపూజ రాత్రి బిక్ష నిర్వహించుచున్న వారు శ్రీ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు మధ్యాహ్నం అన్నదానం మాల దారులకు సాయంత్రం పడిపూజ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి తెలంగాణరాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపఅధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారుదాతలు వంకాయలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ 14 మండల పూజా కార్యక్రమం లో భాగంగా ఈరోజు స్వామి అయ్యప్ప దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహిస్తూస్వామి అయ్యప్ప దేవాలయంలో స్వాములకు అయ్యప్ప లకు భవానీ లకు అన్నదానం చేయడం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం చేయడం వల్ల స్వామి అయ్యప్ప దీవెనలు మాకు ఉంటాయని వారు కోరారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అందరూ కు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు అనంతరం స్వాముల ఈ కార్యక్రమంలో చలవాది శ్రీనివాస్ ధర్మారావు మురళి రమేష్ బత్తుల శ్రీనివాస్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ జగన్ మోహన్ రావు రమణ చిన్నారి ఆలయ అర్చకులు కుమార్ మధు పాల్గొన్నారు

## పాఠశాల ఫౌండేషన్ కుర్చీలు అందజేత..



తల్లాడ, డిసెంబర్ 8 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని వెంగన్నపేట గ్రామంలోని అంగన్వాడీ -1 కేంద్రం సంరక్షణలో సుమారు 15 మంది చిన్నారులు వున్నారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది కోరిక మేరకు చిన్న పిల్లల సౌకర్యం కొరకు పాఠశాల ఫౌండేషన్ వారు కుర్చీలను బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది పులబాల కుమారి, ఇస్నేపల్లి శిరీష పాఠశాల ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండేషన్ ప్రతినిధులు కళ్యాణపు సాంబశివ, మాధినేని నరసింహారావు, వాసిరెడ్డి రామ్మోహన్, నరేంద్ర స్వరూప్, తాటికొండ రామారావు, స్థానిక ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన తుమ్మల..



తల్లాడ, డిసెంబర్ 8 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన యేలినేని రాంప్రసాద్, సునీత దంపతుల కుమార్తె యామిని బుధవారం రాత్రి వివాహం మహోత్సవం సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన వధువును ఆశీర్వదించి దీవించారు. అనంతరం స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు, పాశు0గులపాటి లక్ష్మీనారాయణ, గణేషుల నరసింహారావు, గణేషుల రవి, కొమ్మినేని ప్రభాకర్, పోటు చిన్న దర్గయ్య, శరత్ బాబు, శ్రీనివాసరావు, పోనుగుమాటి రమేష్, నలజల మధు, చేదే వెంకటేశ్వరరావు, నాయుడు అప్పారావు, రమేష్, గౌతమ్ బుద్ధుడు, రాంబాబు, తదితరులు ఉన్నారు.

## యాచారం ఎంఈఓ రామానుజన్ రెడ్డి ని తక్షణమే సస్పెండ్ చేయాలి: బహుజన టీచర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 8ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం ఎంఈఓ రామానుజన్ రెడ్డి నవంబర్ 29వ తారీకు మేడిపల్లి పాఠశాలను సందర్శించి ఆ పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుడు మరియు ఇతర ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ జరుగుతున్న సందర్భంలో చాలా అవమానకరమైన, అనుచితమైన, కుల ఆధిపత్య ధోరణితో ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ అగౌరపరిచే విధంగా మాట్లాడారు. అధికారుల మైన మేము చెప్పినట్టు వినకపోతే సీసాలు దించుతాం అని అసభ్యకరమైన పదజాలంతో ఉపాధ్యాయులను అవమాన పరచడం జరిగింది. రామానుజన్ రెడ్డి గతంలో కూడా విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడంతో పాటుగా అనేక విధాలుగా ఉపాధ్యాయులను,సిఆర్పీలను ఇబ్బందులకు గురి చేసారు. మాడుగుల,కందుకూర్ మరియు యాచారం మండలాలకు ఎంఈఓ గా వుండి ఉపాధ్యాయులను సంతకాలకు ఇంటి దగ్గరికి పిలుచుకొని సంతకాలు పెడుతున్నారు. విద్యాధికారిగా మూడు మండలాలకు ఇంచార్జ్ గా వుండటం వల్ల ఏ మండలంలో కూడా సంపూర్ణంగా అందుబాటులో ఉండటం లేదు.యాచారం,మాడ్గుల, కందుకూర్ మండలాలలో ఈ విద్యా సంవత్సరం మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవా లను కూడా ఇప్పటివరకు జరిపించలేదు. ఇలా విధులను నిర్లక్ష్యం చేస్తున్నారనే కారణంచేత గతంలో ఎంఈఓ గా తొలగించడం కూడా జరిగింది. అయినప్పటికీ ఎంఈఓ ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు లేదు. కావున ఇలాంటి కుల ఆధిపత్య, నిర్లక్ష్యపు వైఖరి కలిగినటువంటి రామానుజన్ రెడ్డి గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి మరియు జిల్లా విద్యాధికారి గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఓ ప్రభుత్వ విద్యాధికారిగా కొనసాగుతూ కుల వివక్ష ధోరణలు మరియు లింగ వివక్ష ధోరణులతో ప్రవర్తించే విద్యాధికారిని ఉద్యోగం నుండి టెర్మినేట్ చేయాలని %దీఖీ% డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో బి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. యాదగిరి , %దీఖీ% రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరకుడు దామోదర్ మరియు జిల్లా కార్యదర్శి సాయప్ప గార్లు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ పకడ్బంధీగా నిర్వహించాలి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 8, ప్రజాపాలన :స్థానిక సంస్థల, శాసన మండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డా? శశాంక్ గోయల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో ఈ నెల 10న జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ పకడ్భంధీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఈ నెల 10న ఉదయం 8 గం౦ఎల గంటల నుండి సాయంత్రం 4 గం౦ఎల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని మంచిర్యాల జిల్లాలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో సదుపాయాల ఏర్పాటు:జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 8, ప్రజాపాలన :ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రైతుల సౌకర్యార్థం సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమకుమార్తో కలిసి రైస్మిల్లర్లు, ఏజెన్సీలతో వరిధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 237 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కొవిడ్ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు చేయాలని, విక్రయించిన ధాన్యంకు సంబంధిత రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వడంతో పాటు రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని, నాణ్యమైన వరిధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, తాలు పేరుతో వరిధాన్యం తరుగు తీయరాదని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతులు, తీసుకువచ్చిన ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసిన 48 గం?ల లోగా విక్రయ సొమ్మును సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయాలని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీ సమన్వయంతో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సారి 1 లక్షా 74 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం లక్ష్యం కాగా మాసాంతం, జనవరి - 2022 మొదటి వారంలోగా కేటాయించిన నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరిధాన్యంను రైస్మిల్లులకు తరలించే బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని తెలిపారు. వరిధాన్యం విక్రయం, కొనుగోలు కేంద్రాలు ఇతరత్రా వివరాలను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రైతుల కోసం కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నంబర్ 6303928682 ఏర్పాటు చేయడం జరిగిందని, వివరాలు తెలుసుకోవడంతో పాటు ఫిర్యాదులు చేసేందుకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, రైసిమిల్లర్ల సంఘం అధ్యక్షుడు నల్మాసు కాంతయ్య, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి



మంచిర్యాల బ్యూరో, (తాండూర్) డిసెంబర్ 8, ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం పరిధాన్యం కొనుగోలు చేయనని చెప్పిన సందర్భంలో రైతులు చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నూనె గింజలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. బుధవారం జిల్లాలోని తాండూర్ మండలం రేచినీలో గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి సాగు కాకుండా వాణిజ్య, కూరగాయలు తదితర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి లాభాలు గడించాలని, వరిసాగు చేయడం వలన భూసారంతో పాటు దిగుబడి తగ్గే అవకాశం ఉందని, పంట మార్పిడి చేస్తూ ఉండాలని తెలిపారు. ఆదాయం లభించే మినుము, పెసర, కంది, మొక్కజొన్న, నువ్వులు, వేరుశెనగ ఇతరత్రా పంటల సాగుపై దృష్టి సారించాలని, ఆయిల్ఫామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని, ఆదాయ వనరులు పెంపొందేలా రైతులు ముందడుగు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సురేఖ, ఎంపిడిఓ శశికళ, వ్యవసాయ అధికారి కిరణ్మయి, సర్పంచ్ దుర్గ బాయి, ఎంపిటిసి సభ్యులు శంకర్, ఏ.ఈ.ఓ.లు, ప్రతిభ, సెక్రటరీ వసంత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 08 డిసెంబర్ ప్రజాపాలన : కోవిడ్ వాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి గ్రామాలలో దండోరా వేసి ప్రతి ఒక్కరికి వాహనాలలో వాక్సినేషన్ సెంటర్కు తీడుకోరావాలని, ఈ మసాంతం వరకు 100 శాంతం వాక్సినేషన్ పూర్తి చేయాలని కార్యాచరణ చేపట్టినప్పటికి క్షేత్ర స్థాయిలో అనుకునంత వేగంగా పనులు జరుగకపోవడంతో జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తపరిచారు. బుధవారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని కన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వాక్సినేషన్ సెంటర్ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పనులను పరిశీలించారు. వాక్సినేషన్ కొరకు సెంటర్లో తక్కువ మంది ఉండటం, సెంటర్లలో వాక్సినేటర్లు లేకపోవడంతో సంబంధిత సెంటర్ ఇంచార్జి %ణతీ%. భాస్కర్ పై కలెక్టర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వాక్సినేషన్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. సాయంత్రం 4:00 గంటల నుండి నిర్వహించే కార్యక్రమంలో ఇప్పటి వరకు వాక్సినేషన్ చేసుకొని వారిని సూపర్వైజర్లు వాక్సినేషన్ సెంటర్కు తీసుకోవచ్చి వాక్సినేటర్ లతో వాక్సిన్ వేయించాలన్నారు. ఈరోజు లక్ష్యం మేరకు తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వాక్సినేషన్ సెంటర్లలో 3500 మందికి మొదటి, రెండవ డోజ్ వాక్సినేషన్ వేసి అట్టి ఫోటోలను తన మొబైల్ కు పంపించాలని ఆదేశించారు. ఈ సందర్బంగా సెంటర్లో వాక్సిన్ వేయించుకొన్న వారితో కలెక్టర్ మాట్లాడుతూ, కుటంబంలో ఇంకా ఎవరైనా వాక్సిన్ వేయించుకొని వారు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. కొందరు వృద్దులు ఉన్నారని తెలుపగా, వరికి కూడా వాక్సిన్ వేయించాలని లేకుంటే వచ్చే ముప్పు వల్ల ప్రమాదం ఏర్పడుతుందని సూచించారు. అనంతరం పెద్దముల్ మండలం, మంబాపూర్ గ్రామంలోని రైస్ మిల్లు వద్ద గల రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, యాసంగిలో రైతులందరు వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం %ఖీజ×% ద్వారా ఇకనుండి వరి కొనదని స్పష్టం చేసినందున రైతులు వరి పండించి నష్టపోవద్దని తెలిపారు. దానికి బదులు అరుతడి పంటలైన పెసర, మినుములు, నువ్వులు, వేరుశనగ, జొన్నలు లాంటి పంటలు పందించుకొని లాభాలు పొందాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే చిరుధాన్యాలు కూడా పండించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ %=ణూ% అశోక్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ హన్మంత్ రావు, తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు, డా. భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్, మండల వ్యవసాయ అధికారి బాల కోటేశ్వర్ రావు, డా. ప్రవీణ్ సైంటిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట బడి పాఠశాల లో ఘనం గా సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ



ప్రజాపాలన ప్రతినిధి వైరా : వైరా మండలం వైరా పట్టణం లోని కేంద్రప్రాధమిక పాఠశాల గుట్టబడి లో ఉదయం 9 గంటలకు వేదమంత్రోచ్చరణల మధ్య వైరా శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ గారిచే ఘనంగా చదువుల తల్లి సరస్వతీ దేవి ప్రతిష్ట,ఆవిష్కరణ జరిగాయి,వైరా కు చెందిన,ఈ పాఠశాల పూర్వ విద్యార్థి నాయుడు సత్యనారాయణ,విజయ దంపతుల కుమారుడు వరుణ్ ఈ విగ్రహాన్ని వితరణ చేశారు,పాఠశాల నిర్వహణా కమిటీ అధ్యక్షులు గుదిమళ్ళ నాగేశ్వర రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబత్తిని భాస్కరరావు ల ఆధ్వర్యం లో జరిగి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వైరా మండల విద్యా శాఖాధికారి శ్రీ కొత్తపల్లి వెంకటేశ్వర్లు విచ్చేసారు,వైరా ఆర్యవైశ్య సంఘ భాద్యులు ఎంగ్రపూడి శంకర్,మిట్టపల్లి కిరణ్ ,వనమా కల్యాణ్ ,దోసపాటి కల్యాణ్,ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు,పాఠశాల ఉపాధ్యాయుల పాలకుర్తి జాన్,గృహాలక్ష్మి,పద్మజ, శ్రీనివాసాచారి,అనసూర్య,సైదమ్మ, ఉపాధ్యాయ సంఘ నేతలు,జివి సూర్యప్రకాష్ రావు,దొడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కు నిప్పు పెట్టిన గుర్తుతెలియని దుండగులు




బోనకల్ ,డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రా పల్లి గ్రామానికి చెందిన బండి నాగరాజు అనే వ్యక్తి ఆటోను ఇంటి ముందు పెట్టుకున్న తరుణంలోఅర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో యువకులు జీవనాధారం కోల్పోయిన సంఘటన మండల పరిధిలోని రా పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాపల్లి గ్రామానికి చెందిన బండి నాగరాజు కు కొంత వినికిడి లోపం ఉన్నా నిత్యం తన గ్రామం నుండి ఖమ్మం పట్టణానికి ఆటోలో తీసుకెళ్లి వారితో పాటు కూలి పనులు చేసుకుని తిరిగి వారి గ్రామానికి చేరుస్తూ ఉండేవాడు . ఇది ఇలా ఉండగా మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆటో పై పెట్రోల్ పోసి నిప్పంటిచడంతో పూర్తిగా కాలిపోయింది. తన కుటుంబ పోషణకు జీవనాధారంగా ఉన్న ఆటో కాలిపోవడంతో తన కుటుంబం ఆవేదన చెందుతున్నారు.

## ఎల్ఐసి ఆధ్వర్యంలో హైస్కూల్లో ప్రశంస పత్రం అందజేత



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 08( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వేముల కుర్తి గ్రామంలోఎల్ఐసి బ్రాంచ్ మెట్పల్లి ఆధ్వర్యంలో పిల్లలకు హైస్కూల్లో మెరిట్ పిల్లలకు టెన్త్ క్లాస్ నైన్త్ 7 6 వాళ్లకు మెరిట్ సాధించిన పిల్లలకు ప్రశంస పత్రాన్ని బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం మరియు మాజీ ఎంపిటిసి లక్ష్మి మరియు జిల్లా సెక్రెటరీ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ పరీక్షలలో టెన్త్ క్లాస్ ఎగ్జామ్ సాధించి మీ స్కూల్ పేరు గ్రామానికి పేరు మరియు మీ తల్లిదండ్రులకు పేరు మండలానికి ఉత్తీర్ణత సాధించాలని సాధించిన తర్వాత అందరికీ ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎల్ ఐ సి బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ ఆర్.ఎం.పి పి.ఎం.పి జిల్లా ప్రధాన సెక్రెటరీ పెంట లింబాద్రి హెడ్మాస్టర్ అశోక్ ఏబీఎన్ శ్రవణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 8ప్రజాపాలన ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా....మాలమహానాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు గారులిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి రాజ్యాంగాన్ని రాసి మన దేశానికి మార్గదర్శకం అయ్యారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు బడుగు బలహీన వర్గాల, పేదరికంలో ఉన్న, ప్రజల కోసం, విద్యార్థుల కోసం నావంతుగా సహాయ సహకారాలు కృషి ఎప్పుడూ ఉంటుందని అన్నారు అంబేద్కర్ కేవలం మాల, మాదిగల కే కాదని సబ్బండ వర్గాలకు అంబేద్కర్ అందరివాడు అని అన్నారు .ఈ కార్యక్రమంలో కంబాలపల్లి విప్లవ్ కుమార్, పరమేష్,రవీందర్, సత్యనారాయణ,కృష్ణ, జంగయ్య, రమేష్, దశరథ, కే.జంగయ్య, రమేష్, యాదయ్య,చందు నాయక్, జంగయ్య అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్బంధ వాహన వేలం

మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 8, ప్రజాపాలన :జిల్లాలోని లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్బంధించిన వాహనమును వేలం వేయనున్నట్లు జిల్లా రవాణా అధికారి లెక్కల కిష్టయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎ.పి.21 యు 1853 నంబర్ గల హెవీ గూడ్స్ వాహనంను తుక్కు క్రింద తీసివేసేందుకు ఈ నెల 14వ తేదీన వేలము వేసేందుకు నిర్ణయించడం జరిగిందని, వేలములో పాల్గొనదలచిన వారు ధరావతు సొమ్ము ముందుగా చెల్లించి వేలములో పాల్గొనవలసి ఉంటుందని, వాహనమును చూడదలచిన వారు లక్షెట్టిపేట పోలీస్ స్టేషను వెళ్ళి చూడవచ్చవని తెలిపారు.



ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 09, డిసెంబరు 2021

## మూడు చట్టాల రద్దుతో మురిసిపోలేం!

కేంద్రం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలపై ఈ మధ్య ఒక యూనివర్సిటీ సెమినార్ జరిగింది. దేశవ్యాప్త రైతుల ఉద్యమంతో చట్టాలు రద్దు చేశారు సరే, మరి కొనసాగుతున్న వ్యవసాయ కుటుంబాల సంక్షోభానికి పరిష్కారం ఏమిటి? ఏ విధానాలు అవసరం? అనే ప్రశ్న చాలామంది నుంచి వచ్చింది. పరిష్కారం పేరుతో ప్రభుత్వాలు తీసుకువచ్చే ఏ ఒక్క చట్టమో, లేదా విధానమో అన్నిసార్లూ సమస్యలను పరిష్కరించకపోగా, కొన్ని సందర్భాలలో సమస్యలను మరింత పెంచుతున్నాయి. ఈ ప్రక్రియలో వనరులు చేతుల్లో ఉన్నవాళ్ళు బాగుపడుతున్నారు, లేనివాళ్ళు నలిగిపోతున్నారు. అందుకే ఏ ప్రభుత్వమైనా సమస్యల పరిష్కారంలో రాజ్యాంగబద్ధ పాలనను, సామాజిక న్యాయాన్ని, పర్యావరణ స్పృహను ప్రాతిపదికగా ఉంచుకోవాలి. కేంద్రం తెచ్చిన మూడు చట్టాలూ వీటిని మర్చిపోయాయి కనుకనే రైతులు వ్యతిరేకించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతు కుటుంబాల సంక్షేమానికి నిజమైన చర్యలు తీసుకోవాలంటే ముఖ్యంగా మూడు దశల్లో ప్రభుత్వాల మద్దతు అందాలి. పంటల ఉత్పత్తికి ముందు దశలోను, ఉత్పత్తి దశలోను, మార్కెటింగ్ దశలోను ఈ మూడు దశల్లోనూ సమస్యలు వేరువేరుగా ఉన్నప్పుడు పరిష్కారాలు కూడా వేరువేరుగా ఉండాలి కదా. కేంద్ర చట్టాలు మొదటి రెండు దశలను పట్టించుకోకుండా, మూడవ దశకు సంబంధించి కొన్ని సమస్యలకు తప్పుడు పరిష్కారాలను ప్రతిపాదించాయి. అందుకు కూడా రైతులు వ్యతిరేకించారు. గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల వ్యవసాయ అభివృద్ధికి అత్యంత కీలకమైన వనరులు భూమి, అడవులు. ఈ వనరులు వ్యవసాయాన్ని, అటవీ ఉత్పత్తుల సేకరణను జీవనోపాధిగా ఎంచుకుంటామని భావిస్తున్న కోట్లాదిమంది స్థానిక ప్రజలకు హక్కుగా అందుబాటులో ఉండాలి. ఉదాహరణకు 2011లో విడుదలైన సామాజిక, ఆర్థిక, కులగణన నివేదిక ప్రకారం తెలంగాణ గ్రామీణ జనాభాలో సగమందికి ఒక్క సెంటు కూడా సాగుభూమి లేదు. భూమి లేని దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమిని ఇవ్వడానికి 2014లో విడుదలైన జీవో నంబర్ 1, రాష్ట్రంలో 3 లక్షల దళిత కుటుంబాలకు అసలు భూమి లేదని స్పష్టం చేసింది. తాజాగా విడుదలైన ఎన్‌ఎస్‌ఎస్‌ఓ నివేదిక కూడా ఈ విషయాన్ని మరోసారి నొక్కి చెప్పింది. కానీ భూమి లేని పేదలకు సాగు భూములను అందించడానికి 1973 భూ గరిష్ఠ పరిమితి చట్టం కూడా అమలు కావడం లేదు. అడవులపై ఆదివాసీలకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పూర్తి హక్కులు లభించనే లేదని పోడు రైతుల బాధలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సాగుభూమి అందుబాటులో లేని కారణంగానే రాష్ట్రంలో 15 లక్షల మంది కౌలు రైతులు ఎటువంటి మద్దతు, సహాయం అందక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రోజూ వార్తలు చూస్తున్నాం. కానీ కౌలురైతుల హక్కుల కోసం 1956, 2011లో వచ్చిన చట్టాలను ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడం లేదు. 1977 అసైన్డ్ భూముల రక్షణ చట్టమూ అమలు కాక, లబ్ధిదారుల చేతుల్లోంచి, ఆ భూములు జారిపోవడమూ చూస్తున్నాం. పంటల ఉత్పత్తికి ముందు దశలో గ్రామీణ ప్రజలకు న్యాయం చేయాల్సిన ఈ చట్టాలు అమలు కాక గ్రామీణ రైతులు సంక్షోభంలో ఉన్నారు. కేంద్రం తెచ్చిన మూడు చట్టాలు ఈ అంశాలను ప్రస్తావించను కూడా లేదు. పంటల ఉత్పత్తి దశలో కూడా ఇలాంటి సమస్యలే ఉన్నాయి. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందడం లేదు. పంటల సాగుకు అవసరమైన సంస్థాగత పెట్టుబడి అందడం లేదు. సస్యరక్షణకు అవసరమైన సూచనలు కూడా ప్రభుత్వ విస్తరణ వ్యవస్థ నుంచి అందుతున్నది తక్కువ. నష్టం జరిగినప్పుడు తట్టుకోవడానికి పంటల బీమా పథకాలు అమలు కావడం లేదు. తీవ్ర నష్టాలు జరిగినప్పుడు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీలు కూడా అందడం లేదు. పంట కోత అనంతర దశలో రైతులకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో లేవు. రైతులకు న్యాయమైన ధరలు అందడం లేదు. ఈ అన్ని కారణాల వల్లా రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో దిగబడుతున్నాయి. కాలం గడిచిన కొద్దీ ఆర్థిక, మానసిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. రైతుల బలవన్మరణాలు పెరగడానికి ఇదే కారణం. కేంద్రం రూపొందించిన మూడు చట్టాలూ ఈ సమస్యలను ఏ మాత్రం ప్రస్తావించకపోగా, సరైన పరిష్కారాలనూ సూచించలేదు. పైగా ఈ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మౌనంగా ఉంటున్నాయి లేదా కొన్ని పథకాలను తప్పుడు పద్ధతుల్లో అమలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో 2020 జూన్ 6 నుంచీ మూడు చట్టాలు ఉనికిలోకి రాక ముందు వ్యవసాయ కుటుంబాలలో ఉన్న సంక్షోభ పరిస్థితే ఇంకా కొనసాగుతూ ఉంది. ఈ సంక్షోభ నివారణకు నిర్దిష్ట పరిష్కారాలు వెతకాల్సి ఉంది. ప్రభుత్వాలు ఆ పరిష్కారాలకు అవసరమైన చర్యలు చేపట్టేలా రైతు ఉద్యమం కొనసాగాల్సి ఉంది. గ్రామీణ, ఆదివాసీ ప్రజల హక్కులకు హామీ పడే అవసరమైన అన్ని చట్టాలను అమలు చేస్తూ, ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధ పాలన అందించాలి. అంతే కాదు – '%×%' అనే ఇంగ్లిష్ అక్షరంతో ప్రారంభమయ్యే 7 చర్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేపడితే, ప్రస్తుత వ్యవసాయ సంక్షోభానికి తప్పకుండా పరిష్కారం దొరుకుతుంది. 1. ఐడెంటిటీ (గ్రామీణ, ఆదివాసీ ప్రాంత రైతులను మిగిలిన సమాజంలోని పౌరులతో సమానంగా గౌరవించడం. వ్యవసాయంలో వాస్తవ సాగుదారులుగా ఉన్న కౌలు, పోడు, మహిళా, అసైన్డ్ రైతులను గుర్తించడం. వ్యవసాయ కూలీలను కూడా వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న శక్తిగా గుర్తించడం. 2) ఇండిపెండెన్స్ రైతులకు కూడా స్వాతంత్ర్యం ఉందని అంగీకరించడం. నియంత్రిత, నియంతృత్వ పద్ధతులతో కాకుండా, వారి జీవితాలతో బంతాట ఆడుకోకుండా వ్యవహరించడం. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అడవి జంతువుల వరకూ, దళారీల నుంచి ప్రభుత్వ అధికారుల వరకూ రైతుల స్వేచ్ఛా స్వాతంత్ర్యం హరిస్తున్న దశలో రైతులు కూడా మనుషులనే స్పృహను కలిగి ఉండడం. 3) ఇన్ఫర్మేషన్ రైతులకు అవసరమైన అన్ని రకాల సమాచారాన్ని క్రోడీకరించి అందుబాటులో ఉంచడం. నష్టం చేసే తప్పుడు సమాచారం ఆధారంగా రైతులు నిర్ణయాలు తీసుకోకుండా, సుస్థిర వ్యవసాయ పద్ధతులతో సహా, అన్ని విషయాలపై వారికి అవసరమైన శిక్షణలు ఇవ్వడం. 4) ఇన్వెస్ట్‌మెంట్ రైతుల వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి సకాలంలో అందించడం. బ్యాంకుల నుండి వడ్డీ లేని పంట రుణాలతో పాటు, వాస్తవ సాగుదారులకే రైతుబంధు సహాయం అందించడం. మారిన పరిస్థితులకు అనుగుణంగా నూతన సబ్సిడీ పథకాలను రూపొందించి అమలుచేయడం. 5) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో వ్యవసాయానికి, పశుపోషకులకు అవసరమైన మౌలిక వసతులు అభివృద్ధి చేయడం. గిడ్డంగులు, శీతల గిడ్డంగులు, డ్రయ్యింగ్ యార్డులు, పొలాల మధ్య దారులు, పొలం చెరువులు లాంటివి నిర్మించడం, ప్రాసెసింగ్ యూనిట్లు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం. 6) ఎన్‌కం సెక్యూరిటీ ఉద్యోగులకు మాదిరిగానే, వ్యవసాయ కుటుంబాలకు కూడా ఆదాయభద్రత కల్పించడం లక్ష్యంగా పని చేయడం. సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధరలను ప్రకటించి, వాటికి చట్టబద్ధత కల్పించడం, అవసరమైన ప్రత్యేక సందర్భాలలో నేరుగా నగదు బదిలీ పథకాలు అమలుచేయడం. 7) ఇన్సూరెన్స్ అకాల, అనారోగ్య మరణాలు సంభవిస్తున్న దశలో కేవలం భూమి యజమానులకే కాకుండా, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాల మొత్తం కుటుంబాలకు, ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్న దశలో కేవలం కొన్ని పంటలకే కాకుండా అన్ని పంటలకు, పశువులకు, పనిముట్లకు సమగ్ర బీమా పథకాలను అమలుచేయడం. ఇలా చట్టబద్ధ పాలనతో పాటు, ప్రతి సంవత్సరం బడ్జెట్లలో అవసరమైన నిధులు కేటాయించి ఈ ఏడు చర్యలను ప్రభుత్వాలు అమలు చేయగలిగితే చాలా వరకూ వ్యవసాయ కుటుంబాలు సంక్షోభం నుంచి బయటపడతాయి.

# 'ప్రత్యామ్నాయం' వేటలో ప్రతిపక్షాలు



యూపీఏ నా, అది ఎక్కడుంది? బిజెపిని ఓడించేందుకు వేము వ్యూహాన్ని రూపొందించాల్సి ఉన్నది' అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గత వారం ముంబైలో ఎన్‌సిపి నేత శరద్‌పవార్‌ను కలిసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. శరద్‌పవార్ కూడా అదే మాట అన్నారు. కాంగ్రెస్ లేకుండా ఒక కూటమిని ఏర్పాటు చేయడానికి మమతా బెనర్జీ సన్నద్ధమవుతున్నట్లు శివసేన ఎంపీ సంజయ్ రావత్ శివసేన అధికారిక పత్రిక 'సామ్నా'లో రాసిన వ్యాసంలో చెప్పారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్‌ను కూడా కలుసుకుంటానని, ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని మమతా బెనర్జీ ఢిల్లీలో తెలిపారు. అఖిలేశ్ ఇప్పటికే ఉధృతప్రచారం ప్రారంభించగా, ఆయన ప్రజాయాత్రలకు జనం పెద్ద ఎత్తున హాజరు కావడం విస్మరించదగిన పరిణామం కాదు. తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌ను కూడా మమతా బెనర్జీ విశ్వాసంలోకి తీసుకున్నట్లు, ప్రశాంత్ కిషోర్ టీమ్ సభ్యుడు ఒకరు బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంపై కేసీఆర్‌తో చర్చించినట్లు టిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందని మమతా బెనర్జీ గత మార్చిలో కేసీఆర్‌కు లేఖ రాశారు. నిజానికి 2018 మార్చిలోనే కేసీఆర్ పశ్చిమబెంగాల్ వెళ్లి దేశంలో బిజెపియేతర, కాంగ్రెసేతర కూటమి ఏర్పడినప్పుడే రాజకీయాల్లో గుణాత్మక మార్పు వస్తుందని ప్రకటించారు. అయితే 2019 ఎన్నికల్లో ప్రాంతీయపార్టీలు దాదాపు 190 సీట్లు గెలుచుకున్నప్పటికీ కాంగ్రెస్ చతికిలపడిపోవడంతో దేశ ం ా జ క ీ య ా ల ు మారిపోయాయి. వాస్తవమేమంటే 1984 నుంచి 2014 వరకు పరిశీలిస్తే ప్రాంతీయపార్టీలు 43 శాతం నుంచి 52 శాతం ఓట్లను సంపాదిస్తూ వచ్చాయి. 2014లో కూడా ఆ పార్టీలు 49 శాతం ఓట్లు సాధించాయి. ప్రధానంగా కాంగ్రెస్‌ను దెబ్బతీయడం ద్వారానే బిజెపి 2014లో అధికారంలోకి రాగలిగింది. లోక్‌సభ ఎన్నికలు జరగడానికి ఇంకా రెండున్నరేళ్లు సమయం ఉన్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ప్రత్యామ్నాయం రూపొందించేందుకు సన్నాహాలు మొదలయ్యాయని ప్రతిపక్షాల శిబిరంలో జరుగుతున్న కదలికలను బట్టి అర్థమవుతోంది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో బిజెపి దెబ్బతింటుందని ప్రతిపక్ష నేతలు పలువురు నమ్మకంతో ఉన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించడానికి ఇప్పటికే ప్రతిపక్షాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఒక అవగాహనతో పనిచేస్తున్నట్లు కనబడుతోంది. 2019 ఎన్నికలకు ముందు కూడా ఇలాంటి సన్నాహాలే ప్రారంభమైనప్పటికీ అవి కొంచెం ఆలస్యంగా, పెద్దగా ప్రణాళిక లేకుండా జరిగాయి. ఆ ఎన్నికలకు ముందు 2018లో కర్ణాటకలో కాంగ్రెస్ జనతాదళ్ (సెక్యులర్)తో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ బిజెపిని ఓడించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. దీనితో తాము పుంజుకుంటున్నామని భావించిన కాంగ్రెస్ మితిమీరిన ఆత్మవిశ్వాసంతో పొత్తుల గురించి సీరియస్‌గా ప్రయత్నించలేదు. పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో మిత్రపక్షాలను ఏ ర్ప ర చ్చు కో లే క పో యిం ది. పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, వామపక్షాలు, కాంగ్రెస్ వేర్వేరుగా పోటీ చేశాయి, ఉత్తరప్రదేశ్‌లో బిజెపి%--%అప్నాదళ్ కూటమికి వ్యతిరేకంగా సమాజ్‌వాది పార్టీ, బహుజనసమాజ్ పార్టీ, రాష్ట్రీయ లోక్‌దళ్ కలిసికట్టుగా మహాఘట్ బంధన్ పేరుతో పోటీ చేస్తే కాంగ్రెస్ ఒంటరి పక్షిలా మిగిలిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో బిజెపి కూటమి 51.19 శాతం ఓట్లతో మొత్తం 80 సీట్లలో 62 సీట్లు గెలుచుకోవడంతో పాటు అనేక రాష్ట్రాల్లో బిజెపి అత్యధిక సీట్లు సాధించి తిరిగి అధికారంలోకి వచ్చింది. పశ్చిమబెంగాల్‌లో కూడా బిజెపి 17 సీట్లు సాధించడం, గుజరాత్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీలలో దాదాపు అన్ని సీట్లు గెలుచుకోవడంతో పాటు మధ్యప్రదేశ్‌లో 29 సీట్లకు 28 సీట్లు దక్కించుకోవడం ఒక అనూహ్య పరిణామం. 437 సీట్లకు పోటీ చేసి 303 సీట్లు గెలుచుకోవడం బ్రహ్మ రహస్యమే కాదు, ఎన్నికల చరిత్రలో అద్భుతం. ఈ ఎన్నికలలో గెలిచిన తర్వాత కర్ణాటక, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలను బిజెపి పడగొట్టి కాంగ్రెస్‌ను మరింత బలహీనపరిచింది. ఆ ఎన్నికల ఫలితాలు అధ్యయనం చేసిన వారెవరికైనా కాంగ్రెస్‌ను ఓడించడం బిజెపికి పెద్ద కష్టం కాదని, ప్రాంతీయ పార్టీలతోనే అది సంఘర్షించాల్సి ఉంటుందని అర్థమవుతోంది. విచిత్రమేమంటే చింతచచ్చినా పులుపు చావనట్లు దేశంలో తానే పెద్ద పార్టీనని కాంగ్రెస్ అహంకరిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు తన గొడుగు క్రిందకు రావాలని అది ఆశిస్తోంది. నెహ్రూ%--%గాంధీ కుటుంబ వారసుడికి మాత్రమే ప్రధానమంత్రి పదవి అనుభవించే జీవిత హక్కు ఉంటుందని కాంగ్రెస్ ఇప్పటికీ విశ్వసిస్తోంది. రాహుల్ గాంధీ ఎందుకు నాయకత్వ ప్రతిభను ప్రదర్శించలేకపోతున్నారో సమీక్షించుకుని ఆత్మవిమర్శ చేసుకునే పరిస్థితిలో కాంగ్రెస్ లేదు. దేశంలో రాజకీయ పరిణామాలను అర్థం చేసుకోవడంలో విఫలమైనందువల్లే కాంగ్రెస్‌ను ఇవాళ మెజారిటీ మిత్రపక్షాలు విస్మరించే పరిస్థితి ఏర్పడింది అంతమాత్రాన కాంగ్రెస్‌ను పూర్తిగా కొట్టి వేయలేం. మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గోవా రాష్ట్రాల్లోని 140 సీట్లలో భారతీయ జనతాపార్టీకి, కాంగ్రెస్‌కు ముఖాముఖి పోటీ ఉన్నది. ఇవి కాక, పంజాబ్, అస్సాం, జార?ండ్, కేరళ, మహారాష్ట్ర, ఒడిషా, తమిళనాడు, తెలంగాణ, ఈశాన్యరాష్ట్రాలు తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ కనీసం 50 నుంచి 60 సీట్లు గెలుచుకునే అవకాశాలు ఇంకా ఉన్నాయి. ఈ 200 సీట్లలో కాంగ్రెస్ కనీసం వంద సీట్లు గెలుచుకున్నా ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించగలుగుతుంది. అయితే అందుకు తగ్గ వ్యూహం కాంగ్రెస్ వద్ద ఉన్నట్లు కనపడడం లేదు. కాంగ్రెస్ లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయడం కష్టమనేది ఆ పార్టీయేతర ప్రతిపక్షాలకు తెలియని విషయం కాదు. అదే సమయంలో ప్రతిపక్షాలను చేరదీసి మోదీకి వ్యతిరేకంగా బలమైన కూటమి ఏర్పాటు చేయగలిగిన శక్తి, విశ్వసనీయత కాంగ్రెస్ కోల్పోయిందనీ తెలుసు. కనీసం ఆ పార్టీని దాని మానాన దాన్ని వదిలేస్తే వాస్తవ పరిస్థితులు తెలుసుకుని అత్యధిక సీట్లు సాధించేందుకు తగిన ప్రయత్నం చేసే అవకాశాలున్నాయని వారు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెసేతర ప్రతిపక్షాలకు కూడా మోదీకి ప్రత్యామ్నాయం రూపొందించడం సులభం కాదని తెలియకపోలేదు. కాంగ్రెస్‌ను చావు దెబ్బతీసిన తర్వాత బిజెపి తన దృష్టి ప్రాంతీయ పార్టీలపై ప్రసరించింది. పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీకి ముచ్చెమటలు పట్టించింది. సమాజ్‌వాది పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ బిజెపి దెబ్బకు తట్టుకోలేకపోయాయి. ఒడిషాలో ఆ పార్టీ చొచ్చుకుపోయింది. తెలంగాణలో ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవడం ప్రారంభించింది. 2019లో మొదటిసారి ప్రాంతీయ పార్టీల ఓట్ల శాతం 44కు పడిపోయింది. అయినప్పటికీ బిజెపి సాధించిన 37.5 శాతం కంటే ప్రాంతీయ పార్టీల ఓట్ల శాతం ఎక్కువే. కాంగ్రెస్ మాత్రం గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో 19.5 శాతం ఓట్లతో కునారిల్లుతోంది. ఒకప్పుడు కింగ్‌మేకర్ పాత్ర పోషించిన వామపక్షాలు ఇప్పుడు పూర్తిగా అస్తిత్వ సంక్షోభంలో ఉన్నాయి. బిజెపిని ఆయా రాష్ట్రాల్లో ఓడించేందుకు ప్రతిపక్షాలు వ్యూహరచన ప్రారంభించలేదని చెప్పలేము. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాలు పశ్చిమబెంగాల్‌లో ఘోరంగా దెబ్బతిన్నాయి. ఆ తరువాత బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అవి కలిసి పోటీ చేశాయి. తాము విజయం సాధించడం కన్నా బిజెపిని ఓడించడమే ప్రధానమని కాంగ్రెస్, వామపక్షాలు భావించాయి. అందువల్ల అక్కడ తృణమూల్ కాంగ్రెస్ పెద్దగా ఇబ్బంది లేకుండా అధికారంలోకి రాగలిగింది. ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్షాలు వ్యూహం మార్చి వేర్వేరుగా పోటీ చేస్తున్నాయి. సమాజ్‌వాది పార్టీ రాష్ట్రీయ లోక్‌దళ్‌తో పాటు చిన్నా చితక పార్టీలతో చేతులు కలపడం, అగ్రవర్ణాల ఓట్లను చీల్చేందుకు ప్రియాంకాగాంధీ ఉధృత ప్రచారం చేయడం, బిఎస్‌పి ఒంటరిగా పోటీ చేయడం ఈ పరిణామంలో భాగం. ఈ ప్రయోగం ఎంతవరకు ఫలిస్తుందో చెప్పలేము. బిజెపి మూలంగా తమ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని గమనించినందువల్లే ప్రాంతీయపార్టీలు జాతీయస్థాయిలో ఏకమయ్యేందుకు పూనుకున్నాయని అర్థమవుతోంది. అయితే ఇంటగెలిచిన తర్వాతే రచ్చగెలవడం సాధ్యమని ఆయా పార్టీలకు తెలియనిది కాదు. పలు ప్రాంతీయపార్టీలు తమ స్వంత రాష్ట్రంలో భంగపడి, జాతీయ రాజకీయాల్లో పాత్ర కోల్పోయిన ఉదంతాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. గతంలో నేషనల్‌ఫ్రంట్ చైర్మన్ ఎన్టీఆర్‌కే ఈ పరిస్థితి తటస్థించింది. రెండవది, తమ రాష్ట్రాల్లో అన్నిసీట్లూ గెలవడం అసాధ్యమైతే, జాతీయస్థాయిలో కూడా ప్రతిసారీ 200సీట్లు గెలవడం ప్రాంతీయ పార్టీలకు అంత సులభం కాదు. ఒకవేళ గెలిచినా తమ మధ్య వైరుధ్యాల మూలంగా జాతీయస్థాయిలో అవి ఏకంకాలేవు. తమిళనాడులో డిఎంకె, అన్నాడిఎంకేబీ ఏపీలో టీడీపి, వైసీపీ మాదిరి ఒకే రాష్ట్రంలో రెండు ప్రాంతీయ పార్టీలు పరస్పరం తలపడుతున్న దృష్టాంతాలు కూడా ఉన్నాయి. మూడవది, అధికారంలో ఉన్న ప్రాంతీ య పార్టీలు ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమిస్తే కాని, బిజెపిని కానీ, మరో ప్రత్యర్థి పార్టీని కానీ ఢీకొనడం సాధ్యం కాదు. దేశ రాజకీయాల్లో ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీలకు సంధి దశ. ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారంలోకి రావడానికి వ్యూహాలు అల్లడం సహజమైతే, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇప్పటికే అగ్నిపరీక్ష ప్రారంభమైందని చెప్పవచ్చు. లేకపోతే సాగుచట్టాలను ఉపసంహరించుకోవడం జరిగేది కాదు. ఉత్తరప్రదేశ్ ఎన్నికలు ఆయన నాయకత్వానికి, వ్యూహరచనా పటిమకు ఒక సవాలు వంటివి. ఈ ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల తీరుతెన్నులపై మరింత స్పష్టత ఏర్పడుతుంది.

# మూర్తీభవించిన సంస్కారం

రోశయ్య గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న కొద్ది రోజులలోనే ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉదయం ఏడు గంటలకు ఒక టివి ఛానెల్ ఆయనతో ఒక ప్రత్యక్ష చర్చను నిర్వహించింది. ఆ చర్చలో పాల్గొన్నప్పుడు 'మీరు పాతకాలపు నాయకులు కదా, ప్రస్తుత రాజకీయాలలో మాఫియా ప్రభావం చాలా పెరిగింది దాన్ని ఎట్లా ఎదుర్కొంటారు' అని అడిగాను. 'హరగోపాల్ గారు, ఈ మాఫియా సంస్కృతి ఒక్కరోజులో వచ్చింది కాదు, ఇది రెండు దశాబ్దాలుగా క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది. నేను ఎంతకాలం ఈ పదవిలో ఉంటానో తెలియదు, కొంతకాలం కొనసాగితే దానిని మార్చడానికి నావంతు కృషి చేస్తాను' అని చాలా గౌరవంగా సమాధానం చెప్పారు. నేను ఇంటికి తిరిగి వస్తూనే ఒక ఎనిమిది, పదిమంది మాఫియా లాంటివారే మా ఇంటికి వచ్చారు. ఏం పనిమీద వచ్చారు అని అడిగితే ముఖ్యమంత్రినే ఆ ప్రశ్న అడిగిన మిమ్మల్ని చూడడానికి వచ్చాం అని అన్నారు. మరో సందర్భంలో కేసీఆర్ నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు పొత్తూరి వెంకటేశ్వరరావు, డాక్టర్ గోపాల్‌కిషన్, చుక్కా రామయ్య, నేను రోశయ్యను కలిశాం. మీరు కేసిఆర్‌ను కలిస్తే బావుంటుంది అని పొత్తూరి సలహా ఇస్తే, 'నేను వెళ్తే ఆయన కలవడానికి నిరాకరిస్తే ముఖ్యమంత్రి పదవికి అవమానకరంగా ఉంటుంది' అన్నారు. దానికి బదులుగా పొత్తూరి, 'మీకెందుకు అవమానంగా ఉంటుంది. మీరు చేసే ఈ ప్రయత్నాన్ని ప్రజలు హర్షిస్తారు' అనడంతో వెళ్తానని అన్నారు. సలహాను గౌరవించే ఒక సంస్కారం ఆయనలో కనిపించింది. మరో సందర్భంలో రవీంద్రభారతిలో ప్రభుత్వ ఎన్‌జిఒ నిర్వహించిన సభలో నేను ఆయన పక్కనే కూచున్నప్పుడు, 'హరగోపాల్ గారూ చూసారా మా పార్టీకి సంబంధించిన వాళ్లు ఎవ్వరూ రాలేదు. ఇంకెవరైనా ముఖ్యమంత్రి అయి ఉంటే ఆయన కళ్లల్లో పడాలని గుంపులు గుంపులుగా వచ్చేవారు' అని వాపోయారు. సభలో మాట్లాడినప్పుడు మీడియానుద్దేశించి, 'వేదిక మీద ఎవరైనా ఏ కారణం వల్లనైనా చేతులు పైకి లేపితే రోశయ్య గారిని కొట్టబోతున్న దృశ్యమని మీరు రేపు పత్రికల్లో రాస్తే ఏం చేయగలను' అని చురకలు వేశారు. రోశయ్య ముఖ్యమంత్రిగా తాను బలహీనుడిననే భావించారు కాని పదవిలో ఉన్నంతకాలం చాలా హుందాగానే పనిచేశారు. తెలంగాణ ఉద్యమం విస్తృతంగా జరగడానికి ఆయన ఉదారదృక్పథం కూడా కొంతవరకు తోడ్పడింది. రోశయ్యనే కాకుండా పౌరహక్కుల ఉద్యమంలో భాగంగా నాకు తెలిసి ఎన్‌టిఆర్ మొదలుకుని కిరణ్‌కుమార్ రెడ్డి దాకా ప్రతి ముఖ్యమంత్రిని ఏవో ప్రజల సమస్యలు చర్చించడానికి కలవాల్సి వచ్చేది. ముఖ్యమంత్రిని కలవాలనే ఒత్తిడి ప్రజల నుంచి ప్రజాసంఘాల నుంచి ఉండేది. కొన్ని సందర్భాల్లో సమస్యలు పరిష్కారమయ్యేవి మరికొన్ని సందర్భాల్లో అలాగే ఉండిపోయేవి. కానీ కలిసిన ప్రతి ముఖ్యమంత్రి సమయం ఇచ్చేవారు, చాలా గౌరవించి మాట్లాడేవారు రోశయ్య కూడా ఆ సంస్కృతిని కొనసాగించారు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉండేవారు ప్రజాసంఘాలను, ప్రజాస్వామ్యవాదులను కలవడం చాలా అవసరం. వాళ్లెవరూ తమ వ్యక్తిగత సమస్యలను చర్చించరు, చర్చించకూడదు కూడ. నాయకులు ప్రజలను ప్రత్యక్షంగా కలిస్తే, వాళ్ల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తే ప్రజాస్వామ్య సంస్కృతి సుసంపన్నమవుతుంది.

# సన్నరకానికి.. అధరహో...



నల్గొండ, డిసెంబర్ 8, :ఉమ్మడి నల్లగొండలో సన్నరకం ధాన్యాన్ని మిల్లుల్లో విక్రయిస్తున్న రైతులకు ఇప్పుడు మంచి ధర వస్తోంది. ఈ నెల మొదట్లో ఎక్కువ మందికి క్వింటాకు రూ. 1,700, కొంతమందికి రైతులకు రూ. 1,960లోపే చెల్లించిన మిల్లర్లు.. ఇప్పుడు సర్కారు మద్దతు ధర రూ. 1,960 కన్నా ఎక్కువగా గరిష్టంగా రూ. 2,300 వరకు ఇస్తున్నారు. దీంతో రైతులు సంబురపడిపోతున్నారు. జిల్లాలోని మిల్లర్లు సన్నరకం ధాన్యాన్నే ఎగుమతి చేస్తారు. ఈ ధాన్యాన్ని రా రైస్‌గా మార్చి హైదరాబాద్ సహా దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలు, విదేశాలకు ప్రతి ఏడాది ఎగుమతి చేస్తుంటారు. ఇటీవల ఆయా ప్రాంతాల వ్యాపారులు పెద్ద ఎత్తున సన్నరకం కావాలని కోరడంతో ధాన్యం కొనుగోళ్లను పెంచినట్లు మిల్లర్లు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో సన్న ధాన్యం విక్రయించేందుకు వస్తున్న రైతులు తగ్గడంతో మిల్లర్లు పోటీపడి మరీ ఎక్కువ ధరకు కొంటున్నారు. ఒక్క మిర్యాలగూడలోనే 83 మిల్లులు సన్నరకం ధాన్యం కొనుగోలు చేస్తున్నాయి. నల్లగొండ జిల్లాలో సన్నరకం ధాన్యం 6,09,758 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఇందులో రైతులు తాము తినేందుకు పక్కనపెట్టుకున్నవి పోనూ మిగతా 5 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముతారని అధికారులు అంచనా వేశారు. మిల్లర్లు ఇప్పటికే 3.5 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నారు. దీంతో ధాన్యం రాక తగ్గింది. యాదాద్రి జిల్లాలో 1.12 లక్షల హెక్టార్లకు గాను 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. ఇందులో ఎక్కువ శాతం సాధారణ రకమే.సూర్యాపేట జిల్లాలో 4,51,623 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం దిగుబడి రాగా ఇందులో సగానికిపైగా ఇప్పటికే మిల్లర్లకు అమ్మేశారు. ఇలా వచ్చే ధాన్యం తగ్గుతుండటం, వ్యాపారుల నుంచి డిమాండ్ ఉండటంతో రేటు పెరుగుతోంది.

# ఇక ఎంపీలు రాజీనామాలేనా..?



హైదరాబాద్, డిసెంబర్ 8, :హుజూరాబాద్ ఓటమి తర్వాత, బీజేపీతో రాజకీయ ముప్పు తప్పదని నిర్ణయానికి వచ్చారో లేక ఇంకేదైనా కారణం వుందో ఏమో కానీ, తెరాస అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్, ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని అస్త్రంగా చేసుకుని బీజేపీ టార్గెట్ కేంద్రంపై రాజకీయ యుద్ధాన్ని ప్రకటించారు. అలాగే, ఇంతవరకు సమయానుకులంగా వ్యూహాన్ని మార్చుకుంటూ, విభిన్న రూపాల్లో తెరాస నాయకత్వం యుద్ధతంత్రాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదటి రోజు నుంచే పార్లమెంట్ ఉభయ సభల్లో, ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని తెరాస ఎంపీలు నిరసన తెలుపుతున్నారు.అయితే కేంద్ర ఆహార శాఖ మంత్రి పీయూష్ గోయల్ పార్లమెంట్ ఉభయ సభల్లో ఒకటికి రెండు సార్లు వివరంగా, విపులంగా సమాదానం ఇచ్చారు.కానీ గోయల్ తెరాస సభ్యులు కోరుకున్నసమాధానం మాత్రం ఇవ్వలేదు. యాసంగి పంట విషయంలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రభుత్వాలతో సంప్రదించి ఒకే సారి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకాదు కేంద్ర గోయల్ తెలంగాణ ఎంపీలు ధాన్యం కొనుగోలు విషయాన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారమే కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.బాయిల్డ్ రైస్ ఎంత కొంటారో కేంద్రం స్పష్టం చేయాలన్న తెరాస ఎంపీల ప్రశ్నకు సమాధానమిచ్చారు కేంద్రమంత్రి. వినియోగించే ధాన్యాన్నే కొనుగోలు చేస్తామన్న పీయూష్ గోయల్.. ఈ మేరకు సీఎం కేసీఆర్ తో కూడా మాట్లాడానని తెలిపారు. వానాకాలం పంట పూర్తిగా కొంటామని చెప్పారు. అయినా దీంతో కేంద్రం క్లారిటీ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ, తెరాస ఎంపీలు శీతాకాల సమావేశాలను బాయ్‌కాట్ చేస్తున్నామని తెరాస ఎంపీ కే.కేశవరావు ప్రకటించారు. ఈ సందర్భంగా కేకే చేసిన వ్యాఖ్యలు, ముఖ్యమంత్రి కేసేఆర్ కొత్తా ఆలోచనలకు అద్దం పడుతున్నాయని అంటున్నారు. ముఖ్యమంత్రి రాజకీయాలను మరోమారు ఉద్యమ పంథాలోకి తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే కేకే రాజీనామాల అంశాన్ని చూచాయగా చేశారని అంటున్నారు. ఏవైనా కేకే వ్యాఖ్యలు అనుమానాలకు ఆస్కారం కలిపిస్తున్నాయని అంటున్నారు. టీఆర్ ఎస్ ఆందోళనపై కేంద్రం స్పందించడం లేదని, కేంద్రప్రభుత్వ తీరుకు నిరసనగా శీతాకాల సమావేశాలను బాయ్‌కాట్ చేస్తున్నామని ఎంపీ కె.కేశవరావు స్పష్టం చేశారు. చట్టసభను బాయ్‌కాట్ చేయడం బాధకలిగించే విషయమేనని.. ఇలా చేయాలని ఎవరూ కోరుకోరని అన్నారు.అలాగే, 'కేంద్ర వైఖరి అర్థం చేసుకుని ప్రజా క్షేత్రంలోకి వెళ్లి పోరాడాలని నిర్ణయించుకున్నాం. రైతుల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని మా పోరాటం కొనసాగుతుంది. తెరాస ప్రభుత్వం నూతన పంథాలో పోరాటం మొదలు పెడుతుంది" అన్నారు, అంతవరకు బానే వుంది, కానీ ఆవెంటనే కేకే, రైతుల కోసం రాజీనామా చేసే అంశాన్ని ఆలోచిస్తాం, అంటూ పేర్కొనారు. ఇలా కేకే తెరాస ప్రభుత్వం నూతన పంథాలో పోరాటం మొదలు పెడుతుందని,వెంటనే రాజీనామాల ప్రస్తావన తీసుకు రావడం, అలోచింప చేసే విధంగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఉద్యమ సమయంలోనూ కేసీఆర్, ఉద్యమ వేడి తగ్గిన పలు సందర్భాలలో ప్రజా ప్రతినిధుల రాజీనామాలను రాజకీయ అస్త్రంగా ప్రయోగించారు. ఇప్పుడు కూడా రాష్ట్రంలో వీస్తున్న రాజకీయ ఎదురు గాలులను తట్టుకునేందుకు కేసీఆర్ మరోమారు రాజీనామా అస్త్రాన్ని బయటకు తీశారా? అనే అనుమానాలు రాజకీయ వర్గాల్లో వినవస్తున్నాయి

# విన్నూత్న పద్ధతిలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ ఎలైట్



అనంతపురం, డిసెంబరు 07 : రాత్రి 11 గంటలకు రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ వీధులల్లోనిరాదరణ గురైన పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఎలైట్‌సభ్యులు చేపట్టారు చలికి తట్టుకోలేని పేదలకు కొంతమందికైనా ఉపశమనం కల్గించడానికితమ క్లబ్ ఈ కార్యక్రమం చేస్తున్నట్లు క్లబ్ చార్టార్‌ప్రెసిడెంట్ తాడికొండ సత్యనారాయణ తెలిపారు.ప్రజా సేవలు మరింత ప్రభావవంతమైన సంస్థలను సృష్టించడం, బలమైన సంఘాలను ఏర్పరచడంతో పాటు సమానత్వం, అవకాశాలను పెంపొందించడం వంటి కార్యక్రమాలను లక్ష్యంగా పెట్టుకొని లయన్స్ క్లబ్ ఎలైట్‌కృషి చేస్తుందని అన్నారు.క్లబ్ కార్యదర్శి వైష్ణవ శ్రీనాథ్ మాట్లాడుతూ ఎలైట్ క్లబ్ ఉత్తమ పౌర సమాజమేధ్యేయంగా వివిధ సామాజిక సేవలలో విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ శిక్షణ, దత్తత, సమాజ నిర్వహణ, మానవ సంబంధాలు మెరుగు పడడానికిచాల కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు.




సమాజంలో జరుగుతున్న హింస, అస్లీలత, సైబర్ నేరాలు, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమాలు ఇతర పౌర ప్రజా సంఘాలతోకలసి పని చేస్తున్నట్లు క్లబ్ మెంటర్ లయన్ విరూపాక్ష రెడ్డి తెలిపారు.మానవసేవే – మాధవసేవ" నమ్మి కార్యక్రమాలు రూపొందించే సదాశయంతో ఏర్పడిన క్లబ్ తక్కువ కాలంలో సామజిక కార్యక్రమాలతోపాటు విద్య, ఉపాధి కల్పన మరియు సాంకేతిక విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడం అలాగే భారతీయ సంస్కృతికి, సమాజహిత కార్యకలాపాలకు సంబంధించిన వ్యక్తులనుచైతన్యము కలిగించుట. సమాజ ప్రతిబంధకాలైనఅవిద్య, అజ్ఞానం ,మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టడం అభినందించ తగ్గ విషయమని ప్రజా సైన్సు వేదిక అధ్యక్షులు డా ఎం. సురేష్‌బాబు తెలిపారు. ఈ నెలలో రెండు హంగర్ రిలీఫ్ కార్యక్రమాలు, చిరు వ్యాపారస్థులకుగొడుగుల వితరణ, అలాగే నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బి నాగేంద్ర ప్రసాద్, లయన్ బి పృధ్విరాజ్, లయన్ నిట్టూరు రాఘవేంద్ర, ఇంజినీర్‌శ్యామ్ సుందర్, లయన్ బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ ఎర్రమల అమరనాథ్, లయన్ సురేంద్రనాథ్ రెడ్డి, లయన్ వెంకట నారాయణ, సునంద రెడ్డి, నాగేశ్వర రెడ్డి, ఎస్ లోకేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణకు అడ్డంకిగా కోర్టు కేసులు

వరంగల్, డిసెంబర్ 8, :జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం మూడో దశ ముందుకు సాగడం లేదు. హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూ పాలపల్లి, జనగామ, ములుగు జిల్లాలతో పాటు కరీంనగర్, సిద్దిపేట, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లోని 6.21లక్షల ఎకరాలకు నీరిందించే ఈ ప్రాజెక్టు 18 ఏళ్లు కావస్తున్నా పూర్తి కావడం లేదు. రెండున్నర వేల ఎకరాలకు పైగా భూసేకరణ, కొన్నిచోట్ల రిజర్వాయర్లు పూర్తికాలేదు. సొరంగం పనులు పూర్తయినా కాల్వల లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి. 2004లో రూ.6,084 కోట్లున్న అంచనా వ్యయం 2020 జూన్ నాటికే రూ.14,945 కోట్లకు పైగా పెరిగిందని అధికారులు వెల్లడించారు. 3లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో 2004 లో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. తెలంగాణ ప్ర భుత్వం ఏర్పాటైన తర్వాత ఆయకట్టు లక్ష్యం 6.21 లక్షల ఎకరాలకు పెరిగింది. దేవాదుల ఎత్తిపోతల జలాలను ఉమ్మడి వరంగల్ జిల్లాకే వినియోగించాలని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ క్రమంలో 5.61లక్షల ఎకరాలకు సాగునీరందించాలనే లక్ష్యం తో పనులు ప్రారంభించారు. అయితే ఇతర జిల్లాల రైతాంగ అవసరాలను బట్టి ఆయకట్టు లక్ష్యం 6.21 లక్షల ఎకరాలకు చేరింది. మొదటి దశలో 1.23 లక్షలు, రెండోదశలో 1.91 లక్షలు, మూడోదశలో 3.07 లక్షల ఎకరాల ఆయకట్టు కోసం పనులు మొదలు పెట్టారు. తొలుత 38.182 టీఎంసీలను పంపింగ్ చేయాలని నిర్ణయించగా.. ఇప్పుడు పెరి గిన ఆయకట్టు దృష్ట్యా దాదాపు 60 టీఎంపీల నీటి ఏటా ఎత్తిపోయాల్సి ఉంది. మొదటి రెండు దశల పనులు దాదాపుగా పూర్తికాగా మూడో దశ పనుల్లో ఎప్పటికప్పుడు తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ ప్రాజెక్టు కోసం 31,383 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, 28,793 ఎకరాలు సేకరించారు. మరో 2,590 ఎకరాలను సేకరించాల్సి ఉండగా, కోర్టు కేసుల వంటివి అడ్డంకిగా మారాయి. మరోవైపు పాలకుర్తి, లింగాల గణపురం మండలంలోని నవాబ్‌పేటలో రిజర్వాయర్లు పూర్తి కావలసి ఉంది. ఇక, దేవాదుల ప్రాజెక్టులో కీలకమైంది 49.08 కిలోమీటర్ల హైడ్రాలిక్ అండర్ టన్నెల్. మూడో దశ, మూడో ప్యాకేజీ కింద చేపట్టిన ఈ టన్నెల్ పనులకు 2008 నుంచి 2014 వరకు అవాంతరాలు ఏర్పడ్డాయి. 3 కాంట్రాక్టు ఏజెన్సీలను మార్చారు. తెలం గాణ రాష్ట్రం, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2016లో రూ.1,494 కోట్ల అంచనాతో పనులు పునఃప్రారంభమయ్యాయి. ఎట్టకేలకు సొరంగం పనులు పూర్తయినా, కాల్వల లైనింగ్ పనులు సాగుతున్నాయి. ధర్మసాగర్ చెరువులో నుంచి డిస్ట్రిబ్యూటరీ ద్వారా 1,22,700 ఎకరాలకు కాలువ ద్వారా సాగునీరు అందించేందుకు రెండు (45 అండ్ 46 ) ప్యాకేజీల ద్వారా రూ.150.43 కోట్లతో పనులు చేపట్టారు.

# నో స్కూల్స్ అంటున్న పేరెంట్స్

## హాట్ స్పాట్స్ గా గురుకుల పాఠశాలలు



వరంగల్, డిసెంబర్ 8, :రాష్ట్రంలోని విద్యాసంస్థలు కొవిడ్‌తో సతమతమవుతున్నాయి. థర్డ్?వేవ్?భయంతో స్కూళ్లకు రావాలంటేనే విద్యార్థులు జంకుతున్నారు. తమ పిల్లలను పాఠశాలలకు పంపించేందుకు తల్లిదండ్రులు సైతం వెనుకడుగు వేస్తున్నారు. గురుకులాల్లో కరోనా బారిన పడుతున్న విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్రంలో కొవిడ్ సెకండ్?వేవ్? తగ్గుముఖం పట్టడంతో విద్యార్థులు ఇప్పుడిప్పుడే బడిబాట పట్టారు. దీంతో రెండేళ్ల తర్వాత విద్యార్థుల హాజరుశాతం 80 శాతానికి చేరువలో ఉంది. కాగా ఒమిక్రాన్? వేరియంట్ చాపకింద నీరులా క్రమంగా విస్తరిస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రెండు రోజుల్లో దాదాపు 500కి పైగా కొవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో కొందరు విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు జంకుతున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను బడికి పంపించేందుకు సుముఖంగా లేకపోవడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గినట్లుగా తెలిసింది. దాదాపు 20 శాతం వరకు విద్యార్థుల హాజరుశాతం తగ్గిందని సమాచారం. ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్న విద్యావ్యవస్థను ఈ మహమ్మారి మళ్లీ చిన్నాభిన్నం చేస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఫస్ట్ వేవ్ లాక్?డౌన్ కారణంగా విద్యాసంస్థలు మూతపడ్డాయి. దీంతో విద్యార్థులంతా ఇంటికే పరిమితమయ్యారు. తద్వారా వారు చదువును కోల్పోయారు. ఆన్?లైన్? విధానం తీసుకొచ్చినా విన్నది మాత్రం కొందరే. కాగా కొవిడ్? కాస్త తగ్గుముఖం పట్టడంతో ఇటీవలే ప్రత్యక్ష తరగతులను ప్రభుత్వం ప్రారంభించింది. అనూహ్యంగా వైరస్ వ్యాప్తి చెందడం, గురుకులాల్లో కేసులు పెరగడంతో పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గినట్లు తెలుస్తోంది. దీనిపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి స్పష్టతనివ్వకపోవడం గమనార్హం. అయితే పలు జిల్లాల్లోని అధికారులు మాత్రం ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనే విద్యార్థుల హాజరు శాతం అత్యధికంగా తగ్గినట్లు చెబుతున్నారు. రూరల్ ఏరియాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఉమ్మడి కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్?ప్రాంతాల్లో విద్యార్థుల హాజరు శాతం తగ్గిందని వెల్లడిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి ఈ విద్యా సంవత్సరానికి 60 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. బడుల్లో ప్రత్యక్ష బోధన ప్రారంభమై మూడు నెలలు కావొస్తోంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే గురుకులాల్లోనే అత్యధికంగా కొవిడ్ ?కేసులు నమోదయ్యాయి. రెండు వారాల్లో మొత్తంగా దాదాపు 500 కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఇరుకు గదులు, కనీస సౌకర్యాలు లేకపోవడం, కొవిడ్ నిబంధనలు పాటించకపోవడం వల్లే వైరస్? వ్యాప్తి చెందినట్లు ఇప్పటికే విద్యాశాఖ వెల్లడించింది. ఈ కారణంగా గడిచిన వారం రోజుల్లో హాజరు శాతం దాదాపు 20 శాతం మేర తగ్గింది. రెగ్యులర్‌గా వచ్చే విద్యార్థులు సైతం రెండు మూడు రోజులకోసారి వస్తున్నట్లు కొన్ని స్కూళ్ల యాజమాన్యాలు చెబుతున్నాయి. సెకండ్ వేవ్‌లోనూ గురుకులాలే హాట్?స్పాట్లుగా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడూ గురుకులాల్లోనే ఎక్కువ మందికి పాజిటివ్?వస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.గురుకులాలతో పోల్చుకుంటే డే స్కాలర్ స్కూళ్లలో కొవిడ్ ప్రభావం కాస్త తక్కువగానే ఉంది. ఆన్‌లైన్ విద్యాబోధన నుంచి ఆఫ్‌లైన్‌కి విద్యార్థులు అలవాటు పడుతున్న తరుణంలో కొవిడ్ వ్యాప్తి చెందడం పేరెంట్స్ గుండెల్లో గుబులు పుట్టిస్తున్నది. పాఠశాలలకు పంపించినా వైరస్?బారినపడే ప్రమాదముందని జంకుతున్నారు. ఒకవేళ కరోనా విజృంభిస్తే ఇక విద్యాసంస్థల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారే అవకాశాలున్నాయి.నో విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్? విద్యాసంస్థలు, గురుకులాలను హాట్‌స్పాట్ల జాబితాలో చేర్చి వైరస్ నియంత్రణకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఎక్కడికక్కడ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేస్తోంది. విద్యార్థులంతా మాస్కులు ధరించేలా.. ప్రతీ క్లాసులో విధిగా శానిటైజర్లతో చేతులను శుభ్రం చేసుకునేలా.. జాగ్రత్తలు సూచిస్తోంది. నిన్నమొన్నటి వరకు బెంచీకి నలుగురైదుగురు విద్యార్థులు కూర్చోగా.. ప్రస్తుతం ఇద్దరు, ముగ్గురినే పరిమితం చేస్తూ విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. పాఠశాలలను ఉదయం, సాయంత్రం శానిటైజ్ చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

# జనగామ జిల్లాలో జోరుగా కోవిడ్ వ్యాక్సినేషన్



జనగామ: జిల్లాలోని పలు మండలాల్లో కోవిడ్ వ్యాక్సినేషన్ పక్రియ భారీ ఎత్తున జరుగుతోంది. పెద్ద సంఖ్యలోప్రజలు వ్యాక్సిన్ తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా కొడకండ్ల మండలం రంగాపురం గ్రామంలో 2వ విడత టీకా కార్యక్రమాన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా అందరికీ 2వ డోస్ టీకాలు అందేలా చూడాలని అధికారులను అదేశించారు. ప్రతి ఒక్కరూ 2 డోసుల టీకాలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కరోనా మరోసారి పలు దేశాల్లో విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.సామాజిక, భౌతిక దూరం పాటించాలని, మాస్కు లు ధరించాలని సూచించారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలి



వికారాబాద్ బ్యూరో 08 డిసెంబర్ ప్రజాపాలన : ప్రతి ఒక్కరు స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హితవు పలికారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లి"మీతో నేను"లి కార్యక్రమంలో భాగంగా ధారూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఆర్.వెంకటేశం సమక్షంలో నాగసమందర్ గ్రామంలో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు పర్యటించారు. "మీతో నేను"లి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటిని సరైన పద్ధతిలో వాడుకోవాలని చెర్రలు, ట్యాపులు తీయడం లాంటివి చేస్తే నీటి సరఫరా అందరికి సరిపోదని ప్రజలకు సూచిస్తూ, లీకేజీల సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మురుగు కాలువల సమస్య ఎక్కువగా ఉందని, సమస్య పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. గ్రామంలో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలన్నారు. వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లు సరిచేసి, రాత్రి వేళలో మాత్రమే విద్యుత్ దీపాలు వెలిగే విధంగా థర్డ్ వైర్ పద్ధతి ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ %ూ% సిబ్బంది అందుబాటులో ఉండాలని, పశు వైద్య శాలలో పశు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సరైన సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఏఎన్ఎం రాధారాణిని సన్మానించారు.

**రైతు సంక్షేమ రథసారధి సీఎం కెసిఆర్ :**

ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన లిరైతు వేదికలి భవనాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లికెసిఆర్లి ఆలోచనలలో నుండి రైతు సంక్షేమం కోసం ఉద్భవించినవే రైతు వేదికలు అన్నారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఏ కాలంలో ఎలాంటి పంటలు వేయాలి ఎలాంటి ఎరువులు ఉపయోగించాలి పంట అధిక ఉత్పత్తులు ఎలా రాబట్టాలి అనే వివిధ అంశాలపై రైతులు చర్చించుకోవడానికి రైతు వేదికలు ఉపయోగపడతాయన్నారు.

**స్వరాష్ట్రంలో అన్నపూర్ణగా అవతరించిన రాష్ట్రమే తెలంగాణ:**

ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్ లోని రైతు వేదిక సమీపంలో లివరి కొనుగోలులి కేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి లికెసిఆర్లి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24గంటల కరెంటు, సాగు నీరు, సబ్సిడీ, రైతు బంధు, రైతు భీమా లాంటి ఎన్నో కనివిని ఎరుగని రీతిలో రైతులకు సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక రైతు రాజ్యం తెలంగాణ రాష్ట్రం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యత ప్రమాణాల ఆధారంగా మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు మార్కెట్ యార్డ్ లోనే గిట్టుబాటు ధర లభిస్తుందని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ప్రతి కేంద్రం వద్ద కరోనా నిబంధనలు పాటించాలని, రైతులు ఒకే దగ్గర గుమికూడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**నూతనంగా నిర్మించిన వంతెన ప్రారంభం :**

ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ సమీపంలో కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు పై అంచనా విలువ 50లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వంతెన నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముచ్చర్ల సంతోష్ కుమార్ గుప్తా, జడ్పీటీసీ కోస్నం సుజాత వేణుగోపాల్ రెడ్డి, ఎంపిపి విజయలక్ష్మి, వైస్ ఎంపిపి విజయ్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కోస్నం వేణుగోపాల్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ రాములు, రైతుబంధు అధ్యక్షుడు రుద్రారం వెంకయ్య ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ సత్య నారాయణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## ఆధ్యాత్మిక చింతనే సమసమాజం నిర్మాణానికి పునాది

**పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్**



వికారాబాద్ బ్యూరో 08 డిసెంబర్ ప్రజాపాలన : ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అలవడితే మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని పట్లూరు గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ అన్నారు. బుధవారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్ ఆధ్వర్యంలో గ్రామ దేవత ఊరడమ్మ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వారి వారి ఇష్ట దైవాలను స్మరించుకోవాలని సూచించారు. దైవ చింతన అలవడ్డవారికి ఇతరులకు ఎలాంటి హాని తలపెట్టరని విశ్వాసం వ్యక్తం చేశారు. దైవ చింతనతో మనస్సుకు ప్రశాంతత చేకూరడమే కాకుండా ఆరోజు కాగల కార్యాలన్నీ సకాలంలో పూర్తి అగుటకు ధైవానుగ్రహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు సురేష్ మహేష్, మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్, వార్డ్ మెంబర్స్ నర్సిములు, బోహిని లాలయ్య, నర్సిములు, ప్రభు, సునీల్, సంగారెడ్డి, డైరెక్టర్ సంగయ్య, బాబురావ్, గజ్జల శంకర్, అంతుపటేల్, శ్రీశైలం, రాచయ్య, అశోక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ



వికారాబాద్ బ్యూరో 08 డిసెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహించారు. వికారాబాద్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో భూమయ్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామికి పూలతో అలంకరించిన 18 మెట్లకు పూజలు నిర్వహించి వాటిపై దీపాలు వెలిగించి పడిపూజ నిర్వహించారు. అంతకు ముందు స్వాములు స్వామికి ఇష్టమైన పేట తుని ఆడుతూ మంత్రముగ్ధులయ్యారు. అనంతరం భోజనాలు నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు స్వామి ఆదిత్య స్వామి రమణ స్వామి యాదయ్య కేదార్నాథ్ వినయ్ కుమార్ గోపాల్ రెడ్డి డొకోమో రవి సుధీర్ రెడ్డి వినయ్ కేదార్ నాథ్ ప్రభు స్వామి నాగరాజు గౌడ్ నాగరాజు పవన్ కృష్ణ అశోక్ తదితర స్వాములు పాల్గొన్నారు.

## ఆక్రమణదారుల చెర నుంచి దోబిఘాట్ స్థలంను కాపాడాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి



వేండిపల్లి, డిసెంబర్ 8 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ సర్కిల్ చిల్కానగర్ డివిజన్లో దోబిఘాట్ స్థలం సర్వే నెంబర్ 793 /1 .ఒక ఎకర 30 గుంటలు స్థలం కబ్జాకు గురైందని రజక సంఘం నాయకులు గగ్గోలు పెట్టిన, కబ్జా నుండి విముక్తి కల్పించాలంటూ ఎన్ని పోరాటాలు చేసినా ఆక్రమణదారుల చెర నుంచి విడిపించుకోలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఈ సమస్యను రజక సంఘం నాయకులు ఉప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాగిడీ లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన రాగిడి లక్ష్మారెడ్డి రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి కబ్జాకు గురైన దోబీఘాట్ స్థలాన్ని కాపాడాలని ఉప్పల్ డిప్యూటీ ఎమ్మార్వో రఫిక్ కు వినతి పత్రం అందజేశార్ను. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూఆక్రమణల్లో దోబిఘాట్ స్థలాన్నిఆక్రమణదారులు వదులుకోలేక పైరవీలు చేస్తున్నారని అన్నారు. దీనికి కొందరు అధికారులు, అధికార పార్టీ నాయకులు సహకరించి వారి పలుకుబడిని ఉపయోగించుకుని అక్రమంగా కబ్జా చేశారని తెలిపారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రెవెన్యూ సిబ్బంది కూడా పట్టించుకోకపోవడంతో ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితిలో రజక సంఘం నాయకులు నన్ను ఆశ్రయించారని తెలిపారు. ఇకనైనా ఆక్రమణదారులను వెంటనే గుర్తించి ఈ సమస్యకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బిక్షపతి, శ్రీనివాస్, కృష్ణ, వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పప్పుల వెంకటేష్( ఓ బి సి చైర్మన్) రాజ్యలక్ష్మి (చిల్కానగర్ డివిజన్ మహిళా ప్రెసిడెంట్) కారీపే సంతోష్ కుమార్ (డిస్టిక్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మేడ్చల్ మల్కాజిగిరి)ఆశు ( కాంగ్రెస్ డిస్టిక్ మైనార్టీ చేర్మెన్) గణేష్ నాయక్( చైర్మన్ టిపిసిసి ఎస్ టి సెల్) మలునయక్ (ఎస్ టి సెల్ సెక్రెటరీ) షబ్బీర్ హనుమంత్ గుప్త సురేందర్ సాయిబాబా పాల్గొన్నారు.



**డాక్టర్ భీమారావు అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి ఆనంద్‌బాగ్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి**



**బాబాసాహెబ్ అంబేద్కర్ 65 వ వర్ధంతి హైదరాబాద్ లోని చుడిబజార్ లో మాదిగ బందు మిత్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ సుమన్ కుమార్ అధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో పేదల అభివృద్ధి సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బోట్ల అబ్బయ్య,నగర కార్యదర్శి పెద్దపులి నరేందర్, సభ్యులు వెంకటేష్, అనిల్, శ్రీహరి తదితరులు పాల్గొని డాక్టర్ అంబేద్కర్ మరియు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళ్లు అర్పించారు.**

## ఆకస్మికంగా అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన బెల్లంపల్లి మునిసిపల్ చైర్మన్ జక్కుల శ్వేత



బెల్లంపల్లి డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని 11 వ వార్డ్ లో గల అంగన్వాడీ కేంద్రాన్ని బెల్లంపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నా అంగన్వాడి ఆహార పదార్థాలు గర్భిణీ స్త్రీలకు నాణ్యమైనవిగా ఇస్తున్నారా లేదా అని ఆమె పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు పెట్టే ఆహార నాణ్యతను పరిశీలించి వారితో పాటుగా స్వయంగా భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు అంగన్వాడీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కమలం గూటికి ఆళ్ళపాడు మాజీ ఎంపీటీసీ మంద రాజ్యం



బోనకల్, డిసెంబర్ 8 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మందా రాజ్యం సిపిఎం పార్టీ నుంచి బీజేపీలో చేరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గేల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఆఫీసులో పార్టీ కండువా కప్పి సాదరంగా మందా రాజ్యంని ఆహ్వానించి వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బీజేపీ పార్టీలో చేరిన మంద రాజ్యం మాట్లాడుతూ గతంలో నేను వామపక్షాల పార్టీ వివిధ శాఖల్లో పని చేసాను. ఎంపీటీసీగా గెలుపొంది ఎన్నో ప్రజా సేవలు నిర్వహించారు. వామపక్షాల సిద్ధాంతాల పట్ల ఆయా నాయకుల నిరంకుశ విధానాల వల్ల విసుగుచెంది నరేంద్రమోడీ సుపరిపాలన, బీజేపీ పార్టీ సిద్ధాంతం , పార్టీ ఆశయాలు కు ఆకర్షితులై ముందుగా నేను ఒకరిగా బీజేపీ లో చేరాను. నా వెనుక వామపక్షాల నుంచి పది కుటంబాలు చేరటానికి సిద్ధముగా ఉన్నాయని తెలియ చేస్తూ నాకు పార్టీ ఎటువంటి బాధ్యత ఇచ్చిన నిర్వర్తించడానికి సిద్ధముగా ఉన్నాను అని తెలిపారు. నేను పార్టీలో చేరటానికి ప్రోత్సహించిన జిల్లా ఓబీసీ మోర్చాలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్ళపాడు గ్రామానికి చెందిన జిల్లా ఓబీసీ కార్యదర్శి జంపాల రవి, మండల అధ్యక్షుడు విరపనేని అప్పారావు , %వాఎ% మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ , బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు కాలసాని పరశురాము , మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మరీదు పరశురాముడు, గ్రామ అధ్యక్షుడు దొంతేబోయిన వెంకట్రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి , రాష్ట్ర నాయకులు విజయజయరాజు , కిసాన్ మోర్చా నాయకులు రామయోగేశ్వరవు తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## అ ఆలు

నాది చిన్నప్పుడు ఎడం చేయివాటం. ఎడంచేత్తోనే "ఉగ్గు అన్నం" తినేవాన్ని. అమ్మ ఉగ్గు కాలంలో ఏది చేసినా ముద్దు చేసేది. కాని ముడ్డి కడుక్కోవడం నేర్పాక అమ్మ నా ఎడం చేతి వాటాన్ని మాన్పించడం కోసం చాలా ప్రయత్నం చేసింది. చివరకు కుడిచేతితో రాయడం, అన్నం తినడం అలవాటు చేసుకున్నాను. అయితే ఆట, పాటల్లో ఎడం చెయ్యే బలంగా పనిచేసేది. ఎడం చేయి వాటం వాడినని స్నేహితులు హేళన చేసేవాళ్లు. ఎంత చేసినా కుడిచేత చేయడం వచ్చేది కాదు.

నేను రాయిని యిప్పటికీ ఎడంచేత్తోనే విసుర్తాను. బళ్ళో అక్షరాలు ఎడం చేత్తోనే రాయడం నేర్చుకున్నాను. బడిపంతులూ, అమ్మా కలిసి ఎడం చేతి అలవాటును అతికష్టం మీద మాన్పించారు. తినడం, రాయడం కుడిచేతికి అలవాటయ్యాయి గానీ కుడిచేత్తో దువ్వుకోవడం యిప్పటికీ రాదు. అమ్మపోరాటం వల్ల ఎడం చేయి వాటాన్ని కృత్రిమగా మానేయడం వల్ల చేతి అలవాట్లలో కొన్ని మార్పులు జరిగాయి. తలను ఎడంపక్కను ఎడంచేయితో, కుడిపక్కను కుడిచేయితో పాపిట తీసి దువ్వడం అలవాటైంది. అలా ఏ ఒక్కచేత్తో పూర్తితల దువ్వుకోలేని స్థితి వచ్చింది. ఇప్పటికీ అదే స్థితి.

తమ్ముడు గోపాల్ పాలు మానడం కోసం అమ్మ ఎన్నో ప్రయోగించింది. అమ్మ మట్టిగంధం పేడ తీసి రొమ్ములకు రాసుకునేది అయినా తుడిచేసి పాలుతాగేవాడు. తమ్ముడు పాలు మానడం కోసం అమ్మ రొమ్ములకు కోడిపియ్యి పూసి రైకముడేసుకునేది. ఆ వాసన భరించలేక తమ్ముడు పాలు మానేశాడు.

తమ్ముడు పుట్టడం నాన్న చనిపోవడం వంటి అనేక కారణాల వల్ల నాకు పుట్టు వెంట్రుకలు తీయడం ఆలశ్యమైంది. నాన్న చనిపోయినప్పుడు అన్నకు గుండు కొట్టించారు. నాకు పుట్టు వెంట్రుకలు తీయలేదని గుండు కొట్టించలేదు. నా వెంట్రుకలు పెరుగుతూ పోయాయి. వేములవాడ రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో పుట్టువెంట్రుకలు తీయడం ఆనవాయితీగా వస్తున్నది. ఒకరోజు మంచిరోజు చూసుకొని తాత, మేనమామ, అమ్మ, అన్న, నేను, తమ్ముడు కలిసి వేములవాడకు కాలిబాటన బయలుదేరాము. కొండగట్టు మీదుగా చెప్యాల, నల్లగొండ, నాంపల్లి మీదుగా వేములవాడ చేరుకున్నాము. మధ్యలో కొండగట్టు దగ్గర ఒకసారి, నాంపల్లి గుట్టకింద ఒకసారి వంటలు చేసుకున్నాము. నేను నడవలేకపోతుంటే తాత భుజంమీద ఎక్కించుకొని నడిచాడు. వేములవాడలో పుట్టువెంట్రుకలు కట్టమీద తీశారు. అప్పుడు గుడి గోపురాలు వేరే తీరుగా ఉండేవి. ఆ తర్వాత ఎప్పుడో ఇప్పుడున్న పద్ధతిలోకి గుడి గోపురాలను పునర్నిర్మించారు. వేములవాడ దేవస్థానం కోనేటిలో స్నానం చేయడం, బద్ది పోశమ్మ దర్శనం చేసుకొని అక్కడ కల్లు పోయించడం, పుట్టు వెంట్రుకలు అయిన తర్వాత మహాలక్ష్మి గుడికాడికి వెళ్లి మొక్కులు చెల్లించి, కోడిని కోసుకోవడం... ఇలా పుట్టువెంట్రుకల తంతు జరిగింది.

నాకు తొక్కుడు బిళ్ళ, కచ్చకాయలు ఆడడం ఆడపిల్లలు నేర్పారు. కచ్చకాయలు పైకి విసిరి అరిచేయి బోర్లించి మట్టమీద వాటిని నిలపడంతో నేను ఎప్పుడూ ఓడిపోయేవాడ్ని. గెలవాలనుకునే వాళ్ళు ఓడిపోయేవాళ్ళతో చక్కని స్నేహం చేస్తారు. నాతోనూ అలా ఆడపిల్లలు స్నేహం చేసేవారు. కొన్నిసార్లు నన్ను మా దోస్తులు, ఆడపిల్లలు కూడా ఆడోల్లల్ల బోడక్క అని ఎక్కిరించే వాళ్లు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఢిల్లీలో సీతారాం ఏచూరిని కలిసిన మాలమహానాడు బృందం






హైదరాబాద్ 07 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ధర్నా రెండో రోజు ఢిల్లీలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని కలిసిన మాల మహానాడు బృందం. ఢిల్లీలో జరుగుతున్న మాల మహానాడు ధర్నాను సందర్శించిన తిరుపతి పార్లమెంట్ సభ్యుడు గురు మూర్తి గారు. ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా రెండో రోజుకు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని మద్దతు తెలపాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారిని మాలమహానాడు బృందం కలిసి వినతి పత్రం అందజేశారు .జంతర్ మంతర్ వద్ద ధర్నాను సందర్శించిన తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి వైఎస్ఆర్సిపి ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ మాల మాదిగలు అన్నదమ్ముల్లా కలిసి ఉండి అంబేద్కర్ ఆశయం అయిన రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య గారు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చేపడితే బిజెపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలంగాణలో మాలలు మాదిగల కంటే అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ఉషా మెహ్రా కమిషన్ చెప్పినట్లు తెలంగాణలో ఎస్సీ కులాల సమగ్ర అభివృద్ధి అధ్యయనం కోసం ఒక జుడిషియల్ కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణ అనేది ఓటు బ్యాంకు రాజకీయ కుట్ర అని రెండు రాష్ట్రాల ఆవిర్భావం తర్వాత దీనికి శాస్త్రీయ బద్ధత చట్టబద్ధత లేని కాలం చెల్లిన డిమాండ్ అని చెన్నయ్య పేర్కొన్నారు. ఈ ధర్నాలో రెండు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నేది పుష్ప రాజు, సూర్యాపేట మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమా, ఖమ్మం అధ్యక్షులు ముదును జగన్ ప్రతాప్ ,వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగ్రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చిక్కులు గుండాలు ,మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కావలి రమేష్, కోటేశ్వరరావు, ముసలయ్య,గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీమద్దెల వెంకటేశు , రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల పున్నమ్మ, రమణ, శోభ ,స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయాలి: ప్రత్యేక అధికారిణి అనిత





వికారాబాద్ బ్యూరో 08 డిసెంబర్ ప్రజాపాలన : మర్పల్లి మండల పరిధిలో వంద శాతం శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ప్రత్యేక అధికారిణి అనిత తెలిపారు. బుధవారం మర్పల్లి మండల పరిషత్ అధికారి వెంకట్ రాంగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇంటింటికి తిరుగుతూ వ్యాక్సినేషన్ గురించి అవగాహన కల్పిస్తూ వ్యాక్సినేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు గ్రామాలలో తిరిగి దగ్గర ఉండి వ్యాక్సినేషన్ వేయించాలని సూచించారు. డోర్ టు డోర్ సర్వే చేస్తూ మోటివేషన్ చేస్తూ మొదటి డోస్ రెండవ డోస్ వేయించారు. 6 టీంలుగా ఏర్పడి వ్యాక్సినేషన్ పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. స్పెషల్ ఆఫీసర్, తులసి రామ్, వెంకట చారి డిప్యూటి తహసీల్దార్ ఏఈ పీఆర్ శ్రవణ్ కుమార్ , ఎంపిఓ సోమలింగం గ్రామాలు విజిట్ చేయనున్నారు. నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశానుసారం 10వ తారీకు శుక్రవారం వరకు గడువు ఇచ్చారని గుర్తు చేశారు. రెగ్యులర్ గా పనిచేసిన మస్టరులు ఉన్నచో అవి కూడా అందజేయాలని లేనియెడల చర్యలు తీసుకోబడునని ఎంపీడీఓ వెంకట్ రాం గౌడ్ హెచ్చరించారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేస్తా

**ప్రజల సహకారంతో నేరాన్ని నియంత్రించవచ్చు**

**విలేకరుల సమావేశంలో రూరల్ ఎస్సై రవికుమార్**



మధిర డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో రూరల్ పోలీస్ స్టేషన విలేకరుల సమావేశం లో ఖమ్మంకమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి స్నేహ మెహర మధిర సిఐ మురళి ఆధ్వర్యంలో మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేస్తానని రూరల్ ఎస్ఐ రవి కుమార్ తెలిపారు. గ్రామాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. దొంగతనాల నివారణకు ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గుట్కా గంజాయి లాంటి మత్తు పదార్థాల పై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.

## మూడు మండలాల రైతు శిక్షణ తరగతులు

## ప్రకృతి వ్యవసాయ రైతు కుడుముల వెంకటరామిరెడ్డి రైతులకు శిక్షణ



మధిర డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి మధిర లోని రైతు వేదిక నందు బుధవారం మధిర ఎర్రుపాలెం బోనకల్ మండలాల కు చెందిన మిర్చి రైతులకు మిర్చి లో తామర ఎర్రవల్లి నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి ప్రకృతి వ్యవసాయ రైతు , సివిల్ ఇంజనీర్ కుడుముల వెంకట్ రామ్ రెడ్డి మరియు %ూ ణ% కొంగర వెంకటేశ్వరరావు అధ్యక్షతన శిక్షణ ఇవ్వడం జరిగిందిరైతులు విచ్చలవిడిగా ఎరువులు పురుగుమందులు వాడటం వల్ల భూమిలో సేంద్రీయ కర్బనం తగ్గిపోవడం వలన రైతుకు సాగు చేసిన పంట సరిగా పండటం లేదని, వ్యవసాయ శాఖ సూచించిన ఎరువులు మోతాదు ప్రకారం వాడితే మంచి దిగుబడి వస్తుందని కుడుముల వెంకట్రామిరెడ్డి తెలిపారుతామర ,ఎర్రవెల్లి ,పై ముడత వాటికి మన జీవన ఎరువులే మంచిగా పని చేస్తాయని తెలిపారు ఈ తెగులు నివారణకు బలేరియ, బసియన, వర్టిసేలం లాబానియ,మోటరేజియం,%దీ ణ% 500, వేసారియ, ట్రైకోడెర్మ, హరిజన్ మందులు రైతులు స్వయంగా తయారు చేసుకొని పంటలను కాపాడుకోవాలని రైతులను కోరారు అనంతరం రైతులకు జీవన ఎరువుల తయారీ మరియు పిచికారీ విధానం పై శిక్షణ ఇచ్చి వచ్చిన రైతులందరికీ ఉచితంగా జీవన ఎరువులను మదర్ కల్చర్స్ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏ డి ఎ కొంగర వెంకటేశ్వరరావు, ఎర్రుపాలెం ఏఈవో విజయభాస్కర్ రెడ్డి, స్థానిక ఏ ఈ ఓ, రైతు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాహసీల్దార్ కార్యాలయం ముందు వీ ఆర్ ఏ ల నిరసన

**మరణించిన వీఆర్ఏలకు ఎక్స్గ్రేషియా చెల్లించాలి**



బోనకల్, డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకులు గత పదిహేను రోజుల క్రితం మరణించిన వీఆర్ఏలకు సంతాపం తెలియచేస్తూ, పే స్కేల్ అమలు పరచడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కి నిరసన గా తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు.గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన పేస్కేల్ మరియు పదోన్నతులు హామీ అమలు చేయాలని,పెస్కేల్ అమలు చేయకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో చనిపోయిన నిజామాబాద్ వీఆర్ఏ లు సల్లా రమేష్, నీరడి హర్షవర్ధన్ కుటుంబాలకు 20లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని మరియుకుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉ ద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జిల్లా ఉ పాధ్యక్షులు మరీదు వెంకట్, జిల్లా జాయింట్ కార్యదర్శి పులుసు వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి కిరణ్, రంజిత, నాగేంద్ర, విజయ రాణి మరియు వివిధ గ్రామాలకి సంబందించిన గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## బివిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

**బివిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు**



వికారాబాద్ బ్యూరో 08 డిసెంబర్ ప్రజాపాలన : భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ( బివిహెచ్పిఎస్ ) వికారాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకున్నామని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి కావలి నర్సిములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బివిహెచ్పిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా కోటపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొత్త జెర్నయ్యను, జిల్లా ఉపాధ్యక్షులుగా బషీరాబాద్ మండలం నవల్గా గ్రామానికి చెందిన చిట్కా నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, ఉ పాధ్యక్షులు జెర్నయ్య, నాగేష్ లు మాట్లాడుతూ మా పైన నమ్మకం ఉంచి జిల్లా స్థానం కల్పించినందుకు నర్సిములు కు కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగుల సమస్యలపైన నిరంతరం పోరాడుతామని తెలిపారు.

## యాసంగి పంట పై రైతులకు అవగాహన సదస్సు




బోనకల్, డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం ఏ గ్రామంలో యాసంగి పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామంలోని భాగం నాయుడు మరియు బాలినేని విమల జ్ఞాపకార్థం నిర్మించిన రైతు వేదికలో జరిగినది. వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ ఈ సాధన ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ భాగం మధుసూదన్ రావు , టిఆర్ఎస్ మండల నాయకుడు భాగం నాగేశ్వరరావు, షేక్ ఫకీర్ సాహెబ్, వడ్డీ బోయిన నాగేశ్వరరావు, షేక్ రంజాన్, గండమాల రాయప్ప ,మేదరమెట్ల రాజారావు, కావూరి శంకర్రావు ,బోడేపూడి వెంకటేశ్వరరావు, భాగం పాపారావు, వడ్డెబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ ఆకస్మిక తనిఖీ



యాదాద్రి డిసెంబర్ 8 వలిగొండ ప్రజా పాలన ప్రతినిది మండల పరిధిలోని పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కానుగుల నరసింహ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. 10వ తరగతి విద్యార్థులతో పాఠం చదివించి ఎస్ ఏ పరీక్షలకు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇటీవల వారధి ఫౌండేషన్ వారు నిర్వహించి వ్యక్తిత్వ పోటీలో రాష్ట్ర స్థాయిలో 2వ బహుమతి సాధించిన 9వ తరగతి విద్యార్థిని కె సిరి ని అభినందించారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం...



ఎర్రుపాలెం డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తక్కెళ్ళపాడు, మొలుగుమాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,డీసీఓ విజయకుమారి,డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి,తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఓ విజయకుమారి, మొలుగుమాడు సోసైటీ శెట్టిపల్లి మదన్ మోహన్ రెడ్డి,సర్పంచ్ కూరపాటి సుందరమ్మ ,విద్యాసాగర్ రావు,యరమల విజయ్ భాస్కర్ రెడ్డి, శీలం వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ అయిలూరి నాగిరెడ్డి,మీనవోలు సోసైటీ చైర్మన్ కుడుమల మధుసూదన్ రెడ్డి,ఏ ఓ విజయభాస్కర్ రెడ్డి,మండల రైతు సమన్వయ కన్వీనర్ శీలం వెంకట్రామిరెడ్డి,జిల్లా రైతుబంధు కమిటీ సభ్యురాలు వేమిరెడ్డి త్రివేణి,సొసైటీ డైరెక్టర్లు తల్లపురెడ్డి ముక్కర వెంకట్రావమ్మ, భూపాల్ రెడ్డి,ఏఈ ఓ బాలకృష్ణ,కృష్ణకుమారి,ఎర్రుపాలెం డీసీసీబీ బ్యాంకు మేనజర్ వీరభద్రరావు, మొగిలి అప్పారావు, ప్రశాంత్, నారాయణ, సీఈఓ లు క్రిష్ణ, వీరారెడ్డి, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



## ఓటీటీ రూమర్లకు థాంక్యూ టీమ్ చెక్




వరుస ఫ్లాపుల తరువాత మజిలీ హిట్తో నాగచైతన్య మళ్లీ ట్రాక్లోకి వచ్చేశారు. ఆ తరువాత చేసిన వెంకీ మామ లవ్ స్టోరీ చిత్రాలు కూడా వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలవడంతో రెట్టించిన ఉత్సాహంతో తన తదుపరి చిత్రాలతో ప్రేక్షకుల్ని ఎంటర్టైన్ చేయడానికి రెడీ అవుతున్నాడు.ప్రస్తుతం నాగ చైతన్య నటిస్తున్న తాజా చిత్రం థాంక్యూ మనం ఫేమ్ విక్రమ్ కె. కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఓ విభిన్నమైన కథతో ఈ మూవీని రూపొందిస్తున్నారు.స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ మూవీలో చైకి జోడీగా రాశిఖన్నా అవికా గోర్ నటిస్తున్నారు. కీలక పాత్రలో విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కనిపించబోతున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానిగా కనిపిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన ఓ వీడియో ఆ మధ్య నెట్టింట వైరల్ గా మారిన విషయం తెలిసిందే.ఈ మూవీ షూటింగ్ దాదాపుగా పూర్తి కావచ్చింది. అయితే తాజాగా ఈ చిత్ర విడుదలపై నెట్టింట ఓ రూమర్ వైరల్ గా మారింది. అదేంటంటే ఈ చిత్రాన్ని థియేటర్లో కంటే ఓటీటీలో విడుదల చేయాడానికే నిర్మాత దిల్ రాజు ఆసక్తిని చూపిస్తున్నారని వార్తలు షికారు చేస్తున్నాయి.ఇప్పటికే ఓ ప్రముఖ ఓటీటీ సంస్థతో మేకర్స్ సంప్రదింపులు జరిపారని త్వరలోనే థాంక్యూ విడుదల తేదీని ప్రకటించబోతున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రాచారంలో ఎలాంటి వాస్తవం లేదని చిత్ర బృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. థాంక్యూ మూవీ ఫైనల్ స్టేజ్లో వుంది.చాలా డెడికేషన్ తో ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నాం. ఇలాంటి చిత్రాన్ని బిగ్ స్క్రీన్ పై చూస్తే ఆ అనుభూతి కలుగుతుందని బలంగా నమ్ముతున్నాం. రైట్ టైమ్లో ఈ మూవీ థియేటర్లలోనే విడుదలవుతుంది అని చిత్ర బృందంక్లారిటీ ఇచ్చేసింది. దీంతో థాంక్యూఓటీటీ రిలీజ్ అంటూ జరుగుతున్న ప్రచారానికి తెర పడింది.

## మిక్కీ జే మేయర్ అండ్ రాహుల్ ల పై రామజోగయ్య శాస్త్రి వ్యాఖ్యలు!



న్యాచురల్ స్టార్ నాని హీరోగా సాయి పల్లవి, కృతి శెట్టి, మడోన్నా సెబాస్టియన్ లు లేడీ లీడ్ రోల్స్ లో రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం లోతెరకెక్కుతున్న చిత్రం శ్యామ్ సింగరాయ్. ఈ చిత్రం డిసెంబర్ 24 వ తేదిన ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అవుతోంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి సిరివెన్నెల లిరికల్ వీడియో ను చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు రాసిన చివరి పాట కావడం తో, ఈ పాటను ఆయనకు అంకితం చేస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.అయితే ఈ పాట పై రామ జోగయ్య శాస్త్రి గారి స్పందిస్తూ, మిక్కీ జే మేయర్ మరియు రాహుల్ సంకృత్యాన్ లు, మీరు ఆశీర్వదించబడ్డారు అంటూ చెప్పుకొచ్చారు. అందుకు దర్శకులు స్పందిస్తూ, నమస్కారం పెట్టడం జరిగింది. నాని హీరోగా వస్తున్న ఈ సినిమా లో మునుపెన్నడూ లేని విధంగా మేకోవర్ అయ్యారు. ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నయాంగా మారడానికి చాలా కష్టపడ్డాను



దాము బాలాజీ దర్శకత్వంలో నయాం డైరీస్ అనే సినిమాను తెరకెక్కింది. ఈ వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ప్రేక్షకుల్లో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నయాం గురించి రకరకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. అతడి ఎన్ కౌంటర్ కు ముందు జరిగిన నాటకీయ పరిణామాలు ఏంటీ.. అసలు నయాం ఎలాంటి వాడు.. అతడిని చంపడం న్యాయమేనా అనేది చాలా మంది చాలా రకాలుగా చర్చించుకుంటున్నారు. ఆయన తక్కువ సమయంలో వందల కోట్ల ఆస్తులను సంపాదించిన తీరు.. పోలీసులకు ఆయన చేసిన సాయాలు ఇలా ప్రతి ఒక్క విషయాలు కూడా సాదారణ జనాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇలాంటి సమయంలో నయాం డైరీస్ దొరికాయి.. వాటిలో మరిన్ని విషయాలు ఉన్నాయి.. ఎక్కడ ఎక్కడ ఎంత డబ్బు ఉంది అనే విషయాన్ని కూడా నయాం ఆ డైరీస్ లో రాశాడు అనేది టాక్. అందుకే నయాం డైరీస్ టైటిల్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది.బాలాజీ ఇంతకు ముందు కిల్లింగ్ వీరప్పన్ కు కీలక బాధ్యతలు నిర్వర్తించాడు. మాజీ నక్సలైట్ అయిన దాము బాలాజీ కథల్లో విప్లవ భావాలు ఉంటాయి. ఆయన ప్రతి ఒక్కరికి కూడా హత్తుకు పోయే కథలు రాస్తాడు అనే టాక్ ఉంది. ఈ సినిమా లో నయాం పాత్రను వశిష్ట సింహా పోషించాడు. ఇతడు కన్నడంలో పలు సినిమాల్లో నటించి మెప్పించాడు. సూపర్ హిట్ అయిన కేజీఎఫ్ లో కీలక పాత్రలో కనిపించాడు.. కేజీఎఫ్ 2 లో కూడా ఈయన కనిపించబోతున్నాడు. ఇక తెలుగు లో ఈయన పలు సినిమాల్లో నటించాడు నటిస్తున్నాడు. ఈ సమయంలో నయాం సినిమా ను చేసేందుకు ఈయన ముందుకు రావడం ఆశ్చర్యంగా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. సాదారణంగా అయితే ఇలాంటి వివాదాస్పద విషయాలపై సినిమాలు తీయడమే కష్టం.. అలాంటిది అందులో నటించేందుకు ముందుకు రావడం చాలా గొప్ప విషయం అంటారు. నెల 10వ తారీకున విడుదల కాబోతున్న నయాం డైరీస్ సినిమా ప్రమోషన్ లో భాగంగా హీరో వశిష్ట మాట్లాడుతూ.. దర్శకుడు దాము నా వద్దకు ఈ కథను పట్టుకుని వచ్చిన సమయంలో ఆశ్చర్యపోయాను. మొదట నయాం గురించి తెలుసుకునేందుకు ఇంటర్నెట్ లో సెర్చ్ చేశాను. యూట్యూబ్ లో ఎన్నో వీడియోలు చూశాను. ఆయన గురించి ఎక్కువగా చెడు అందులో ఉంది. కాని ఆయన కూడా ఒక మనిషి.. ప్రేమ పెళ్లి అతడి జీవితంలో కీలకం.. ఆయన కుటుంబం కు చాలా ప్రాముఖ్యత ఇస్తాడు.. తనను నమ్ముకున్న వారిని ఆదుకుంటూ ఉంటాడు అంటూ సినిమాలో దర్శకుడు చూపించబోతున్నారు. నయాం గురించి ఉన్న ఒక రకమైన అభిప్రాయం ఈ సినిమా తర్వాత మారుతుందనే నమ్మకం వ్యక్తం చేశాడు. ఈ సినిమాలో నటించడం కోసం నేను ఎన్నో నెలలు ఆయన గురించి తెలుసుకున్నాను. దాము స్వయంగా నక్సలైట్ అవ్వడం వల్ల ఆయన కూడా చాలా విషయాలను సేకరించాడు. అవి నాతో పంచుకునే వాడు. అలా ఎన్నో నెలలు నయాం గురించి స్టడీ చేశాం అంటూ వశిష్ట చెప్పుకొచ్చాడు. తెలుగు లో వరుసగా సినిమాలు చేయాలని ఆశ పడుతున్నట్లుగా చెప్పుకొచ్చాడు. కేజీఎఫ్ 2 లో కనిపించబోతున్నాను అని.. ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాల్లో నటిస్తాను అన్నట్లుగా పేర్కొన్నాడు.

# స్టైలిష్ ఫైట్ కంప్లీట్ చేసిన 'భోళా శంకర్'




మెగాస్టార్ చిరంజీవి గతంతో పోలిస్తే స్పీడు పెంచేశారు. వరుస క్రేజీ ప్రాజెక్టతో రఫ్ఫాడించేస్తున్నారు. ఓ పక్క స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో చేస్తున్న ఆచార్య చిత్రాన్ని రాకెట్ స్పీడుతో పూర్తి చేస్తూనే అదే స్పీడుతో మిగతా చిత్రాలని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. ఆచార్య తరువాత వరుస రీమేక్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిన మెగాస్టార్ ప్రస్తుతం వాటిని పూర్తి చేసే పనిలో ఎక్కడా తగ్గట్లేదు. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ హీరో తల అజిత్ నటించిన బ్లాక్ బస్టర్ వేదాలం రీమేక్లో నటిస్తున్న విషయం తెలిసిందే.భోళా శంకర్ పేరుతో రూపొందుతున్న ఈ మూవీకి మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కీర్తి సురేష్ తమన్నాల క్రేజీ కాంబినేషన్లో రూపొందుతున్న ఈ మూవీని ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై స్టార్ ప్రొడ్యూసర్ అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. అన్నా చెల్లెలు సెంటిమెంట్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో మెగాస్టార్కు చెల్లెలుగా టాలెంటెడ్ నటి కీర్తి సురేష్ నటిస్తోంది. మెగా మాసీవ్ యాక్షన్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ మూవీకి సంబంధించిన తాజా డిటైల్స్ని చిత్ర బృందం ట్విట్టర్ వేదికగా బుధవారం వెల్లడించింది.మెగాస్టార్ పాల్గొనగా స్టైలిష్ ఫైట్ ని పూర్తి చేశామని అలాగే ఓ భారీ సెట్లో ఓ పాటని కూడా పూర్తి చేసినట్టుగా ప్రకటించారు. సెట్లో దర్శకుడు మెహర్ రమేష్ డ్యాన్స్ మాస్టర్ శేఖర్ కు సూచనలిస్తున్న ఓ ఫొటోని షేర్ చేసిన చిత్ర బృందం సెకండ్ షెడ్యూల్ని కూడా ఇప్పటికే ప్రారంభించేశామని వెల్లడించింది. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్గా వర్క్ చేస్తున్న ఈ మూవీకి మణిశర్మ తనయుడు మహతి స్వర సాగర్ సంగీతం

# పుష్ప.. పుష్పరాజ్.. ఎక్కడా తగ్గేదే లే..!



సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటించిన తాజా చిత్రం "పుష్ప: ది రైజ్". డిసెంబర్ 17న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ లేటెస్టుగా రిలీజ్ చేసిన ట్రైలర్ అనూహ్య స్పందన తెచ్చుకుంటోంది. తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో వచ్చిన ఈ ట్రైలర్ రికార్డ్ స్థాయిలో మిలియన్ల కొలదీ వ్యూస్ రాబడుతోంది.శేషాచలం అడవుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో స్మగ్లర్ పుష్పరాజ్ గా ఊర మాస్ లుక్ లో అల్లు అర్జున్ ఆకట్టుకున్నారు. ఇప్పటి వరకు స్టైలిష్ పాత్రలతో అలరించిన బన్నీ.. మొదటిసారిగా కంప్లీట్ మాస్ అవతార్ లో కనిపించాడు. దీనికి తగ్గట్లుగానే చూసిన వెంటనే మొరటోడు అనుకునే హెయిర్ స్టైల్ – గుబురు గడ్డంతో డిఫరెంట్ కాస్ట్యూమ్స్ ధరించి 'డర్టీ' లుక్ లోకి మారిపోయాడు. అలానే సినిమా అంతటా ఒక భుజాన్ని పైకి లేపి కనిపించాడు.అంతేకాదు 'పుష్ప.. పుష్పరాజ్.. తగ్గేదే లే' అంటూ అల్లు అర్జున్ చిత్తూరు యాసలో డైలాగ్స్ చెబుతూ అభిమానులను ఆశ్చర్యపరిచారు. థియేటర్లలో విజిల్స్ వేయించబోతున్నారని ట్రైలర్ తో హామీ ఇచ్చారు. బన్నీ ఇంతకు ముందు మాస్ పాత్రలు పోషించినప్పటికీ.. ఇలాంటి రా అండ్ రస్టిక్ రోల్ చేయలేదనే చెప్పాలి. అందుకే ఫస్ట్ లుక్ రిలీజ్ చేసినప్పటి నుంచే 'పుష్ప' సినిమాపై అభిమానుల్లో అంచనాలు పెరిగిపోయాయి.ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను ట్రైలర్ లో చూడొచ్చు. లారీలు – బైక్ లతో ఛేజింగులు వంటి ఫ్యాన్స్ ని మాంచి మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నట్లు హింట్ ఇచ్చారు. ఇప్పటికే దేవిశ్రీప్రసాద్ ట్యూన్స్ కంపోజ్ చేసిన 'దాక్కో దాక్కో మేక' 'శ్రీవల్లి' 'సామి సామీ' 'ఏయ్ బిడ్డా' వంటి నాలుగు పాటలూ మాస్ ఆడియన్స్ కి ఎక్కేసాయి. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా డిఫరెంట్ మూడ్ లోకి తీసుకెళ్లబోతోందని అర్థం అయింది.ఇందులో హీరోయిన్ రష్మిక మందన్నా కూడా డీ గ్లామర్ లుక్ లో ఆకట్టుకుంది. మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ – సునీల్ – అనసూయ భరద్వాజ్ – అజయ్ – అజయ్ ఘోష్ – ధనుంజయ – రావు రమేష్ – శత్రు తదితరులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. సమంత రూత్ ప్రభు ఈ సినిమా కోసం మాస్ ఐటమ్ నంబర్ లో ఆడిపాడనుంది. థియేటర్లలో మాస్ ఫెస్టివల్ సెలబ్రేషన్స్ చేయడానికి సినీ అభిమానులకు కావాల్సిన అన్ని అంశాలను 'పుష్ప: ది రైజ్' లో చూపించబోతున్నారని తెలుస్తోంది.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని – రవిశంకర్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అల వైకుంఠపురములో' తో సూపర్ హిట్ అందుకున్న అల్లు అర్జున్.. 'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటుతారని అభిమానులు ధీమాగా ఉన్నారు. సుక్కూ – బన్నీ కాంబోలో హ్యాట్రిక్ హిట్ గ్యారెంటీ అని అంటున్నారు. మరి స్టైలిష్ స్టార్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న ఈ మాస్ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

## భారీ రెస్పాన్స్ తో దూసుకెళ్తున్న "పుష్ప" తెలుగు, హిందీ ట్రైలర్స్!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా క్రియేటివ్ మైండ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ చిత్రం "పుష్ప". మరి వీరి కెరీర్ లో మంచి ప్రిస్టేజియస్ ప్రాజెక్ట్ గా వస్తున్న ఈ చిత్రం నుంచి మోస్ట్ అవైటెడ్ ట్రైలర్ ని మేకర్స్ మొదటా నాలుగు భాషల్లో మొన్న రిలీజ్ చెయ్యగా హిందీలో నిన్న రిలీజ్ చేసారు.అయితే ఈ ట్రైలర్ మాత్రా తెలుగు మరియు హిందీ భాషల్లో సాలిడ్ రెస్పాన్స్ తో దూసుకెళ్తుంది. టాలీవుడ్ లో అయితే ఇప్పుడు 20 మిలియన్ వ్యూస్ కి దగ్గరగా ఉండగా మరో ఫాస్టెస్ట్ 1 మిలియన్ లైక్డ్ ట్రైలర్ గా నిలిచే దిశగా వెళుతుంది.అలాగే హిందీ వెర్షన్ కి వస్తే 24 గంటలు దాటకుండానే 5 మిలియన్ వ్యూస్ ఆల్రెడీ క్రాస్ చేసి హాఫ్ మిలియన్ లైక్స్ కి దగ్గరలో ఉంది. దీనితో పుష్ప పై ఎలాంటి అంచనాలు ఉన్నాయో మనం అర్ధం చేసుకోవచ్చు. ఇక రిలీజ్ అయ్యాక పుష్ప మాస్ పార్టీ ఎలా ఉంటుందో చూడాలి. అది తెలియాలి అంటే వచ్చే డిసెంబర్ 17 వరకు ఆగాల్సిందే.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989